


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం 3,జూన్, 2025




- 9 వేల 326 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- మా పాప - మా ఇంటి మణీ దీపం కార్య క్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

వివరాలు 9లో..

## పేదల సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల
# కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం , జూన్ -2 :** పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందరాన్ని స్వీకరించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో, రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు.

- అన్ని రంగాల్లో జిల్లాను మొదటిస్థానంలో ఉంచుదాం
- సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చేయాలి
- వ్యవసాయ, రవాణా రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నాం.
- రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవంలో రాష్ట్ర మంత్రి తుమ్మల
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కూనంనేని
- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

## ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్నదే
# ప్రభుత్వ లక్ష్యం



## ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం మంత్రి తుమ్మల



7లో

## ఐటీడీఏ ప్రాజెక్టు మానిటరింగ్ ఏపిఎంఓగా బాధ్యతలు చేపట్టిన రమేష్

**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)-** ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు మానిటరింగ్ విభాగంలో ఏపిఎంఓ గా రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఐటీడీఏ పీఎంఆర్సి విభాగంలో ఏపిఎంఓగా విధులు నిర్వహించిన రమణయ్య 31 మే నాడు ఉద్యోగ విరమణ అయినందున ఆయన స్థానములో



# ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం





మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండు ఏళ్ళు నిండాయని, రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 10 వేలు పరిహారం ఇస్తున్నామని, సన్నధాన్యానికి క్వింటాల్ కు రూ 500 ల బోనస్ చెల్లిస్తున్నామని,భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ 12 వేల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోందని తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.పారదర్శకంగా కులగణన నిర్వహించి , బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసిందన్నారు. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 58 పాఠశాలల నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టామని తెలిపారు. గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి “ఇందిర సౌర గిరి జల వికాసం” కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యి 3 పంప్ హౌసులు ప్రారభించండం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు మరియు చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించబడినదని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ 415 కోట్లతో 108 రహదారుల పనులు చేపట్టగా అందులో 75 పనులు పూర్తికాగా 33 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు, పటిష్టమైన రవాణా వ్యవస్థ రూపొందించేందుకు గాను కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట, భద్రాచలం నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారులు నిర్మాణ పనులు మంజూరు దశలో ఉన్నాయన్నారు. కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం కొరకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా జిల్లాలో రూ 38.5 కోట్ల నిధులతో 33/11 కె.వి 13 విద్యుత్ ఉప కేంద్రాలు, రూ 3.67 కోట్ల తో కొత్తగా ఐదు 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతులకు మేలు జరిగే విధంగా, ఉన్న ఇబ్బందులు పరిష్కారం చేసేలా భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్యశాఖలు చేపడుతున్న పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం, విత్తు కొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి మొదలుపెట్టారు.ఈ సందర్భంగా పలువురు రైతులకు వివిధ రకాల విత్తనాలను అందజేశారు. సమరయోధుల ను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల వారు చేపడుతున్న కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఐటీడీఏ ప్రాజెక్టు మానిటరింగ్ ఏసిఎంఓగా బాధ్యతలు చేపట్టిన రమేష్

మొదటి పేజీ తరువాయి

ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్‌గా ఉప్పుసాకలో పని చేస్తున్న రమేష్‌ను ఏసిఎంఓగా విధులు నిర్వహించడానికి ఐటీడీఏ పీవో బి రాహుల్ ఉత్తర్వులు జారీ చేసినందున పదవీ విరమణ చేసిన రమణయ్య వద్ద నుండి ఏసీఎంవోగా బాధ్యతలు తీసుకొని ఆయన విధులలో జాయిన్ అయినట్లు రమేష్ తెలిపారు. ఏసిఎంఓ గా బాధ్యతలు తీసుకున్న రమేష్ మాట్లాడుతూ 2011 డిసెంబర్లో ఏహెచ్ఎస్ గొందిగూడెంలో ఎస్ జిటి టీచరుగా విధులలో జాయిన్ అయ్యానని, అనంతరం 2024 ఆగస్టులో దుమ్ముగూడెం మండలం గౌరారం పాఠశాలలో పనిచేశానని 2024 సెప్టెంబర్లో ఉప్పు శాఖలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తూ 2025 జూన్ 1 నాడు ప్రాజెక్టు మానిటరింగ్ విభాగంలో ఏసిఎంఓగా జాయిన్ అయ్యానని, నా యొక్క విధులు అందరి సహకారంతో సక్రమంగా నిర్వహిస్తానని, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు పునాది, సాధన, ఉద్దీపకం బుక్ లైట్స్ తయారు చేయుటలో తన వంతుగా సహకారం అందించానని ,ముందు ముందు గిరిజన విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏసిఎం ఓ రమణయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)** - అశ్వాపురం నూతన మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన ముత్యాలరావు సోమవారం మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాలెం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు సిబ్బంది పాల్గొన్నారు.

# పిఈటి కణితి నాగమణి సేవలు అమోఘం..

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో పిఈటి గా పనిచేస్తున్న కణితి నాగమణి సేవలు అమోఘం అని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా.. విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు సేవలు అందించడం పట్ల పీఈటి నాగమణిని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే మండల పరిధిలోని ఏ పాఠశాలలో ఆటలు పోటీలు నిర్వహించిన ఆటలలో ప్రత్యేక శ్రద్ధ వహించి బాలికల గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతూ ఆటలలో విద్యార్థిని విద్యార్థులు విజయాలకు కృషి చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోవు రోజులలో మరిన్ని విజయాలకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉద్యమ రథసారథి కేసీఆర్ బాటలో పయనిద్దాం

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

### కొత్తగూడెం వ్యాప్తంగా జరిగిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న సీతాలక్ష్మి






**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** - తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొత్తగూడెం వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన అవతరణ వేడుకకు ప్రత్యేక ఆహ్వానం మేరకు తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామవరం కేంద్రంలో జాతీయ పతాకం, బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో కాపు కృష్ణ టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ, కూసాన వీరభద్రం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రంగనాథ్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, గడప రాజయ్య కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, తుమ్మ శ్రీనివాస్ కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్, జాఫర్ హుస్సేన్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్, అశోక్ బ్రాంచ్ సెక్రటరీ, శివకుమార్ బ్రాంచ్ సెక్రటరీ, అశోక్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, పిట్ సెక్రటరీ కుమార్, స్వామి, యూసుఫ్, తొగర రాజశేఖర్ , సూరిబాబు, అన్వర్ కాజా, కాజా భక్ష, మధుసూదన్ రావు,పూర్ణచంద్రరావు, సురేష్ అశోక్, బషీర్, రామ్ కుమార్, సురేందర్, దేవదానం, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 6వ బెటాలియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )**- మండలపరిధిలో చాతకొండలోని 6వ బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమాండంట్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన పోరాటం లో ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను గుర్తుచేసుకుని, బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసి అందరికీ మిఠాయిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్డి .శ్రీనివాసరావు, హేచ్ అబ్దుల్ రషీద్ , ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగలను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన వేడుకలకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ముందుగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించి, తెలంగాణ తల్లికి పూలమాల వేసి గులాబీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి మలిదశ ఉద్యమానికి సారథ్యం వహించిన భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఘనంగా సన్మానించారు. అనంతరం హరిప్రియ నాయక్, దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ రాష్ట్రం తీరని త్యాగాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని గుర్తు చేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేకమంది విద్యార్థులు, యువకులు ప్రాణ త్యాగాల మూలంగానే తెలంగాణ ఏర్పడిందని అన్నారు. కాసోజు శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య,సిరిపురం యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి,ఆది రెడ్డి వంటి వారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన లక్ష్యంగా కెసిఆర్ ఆమరణ దీక్ష చేపట్టారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చివరకు ప్రాణాలను సైతం లెక్కచేయని ఏకైక వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవ లాల్ నాయక్, అజ్మీర్ భావు సింగ్ నాయక్, ఎర్రబెల్లి కృష్ణయ్య, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సంయుక్త కార్యదర్శి ఎస్ రంగనాథ్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్, నాయకులు చోట మియా, దేరంగుల పోషము, రామ్ లాల్ పాసి, కముర్దుద్దీన్, 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, రాచపల్లి శీను, మునిగంటి శివ, నారపక వసంతరావు, ఎస్ కే సర్దార్,సన రాజేష్, కడంగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, నెమలి నిఖిల్, తోటకూర శ్రీకాంత్, వంగ సునీల్,ములుగుండు ఉపేందర్,ఎస్.కె సర్దార్ పాషా,బరావత్ లాల్ సింగ్, బజారుసత్యనారాయణ,గడ్డి శ్రీను వార రమేష్, సామల రవితేజ,ఎస్.కె ఇమ్రాన్, తుంగపల్లి మహేష్, దుంపటి కృష్ణయ్య,రఘువీరారెడ్డి,ఇల్లందు మండలం మాజీ వైసీపీ దాస్యం ప్రమోద్, ఇల్లందు మండల యువజన నాయకుడు భూకే సురేష్, నీలం రాజశేఖర్, ఇల్లందు మున్సిపాలిటీ మాజీ వార్డ్ కౌన్సిలర్లు, కటకం పద్మావతి, తోట లలితశారద, కడగంచి పద్మ, చీమల సుజాత, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కోకు సరిత, ఉపాధ్యక్షురాలు కొడగండ్ల నారాయణమ్మ, పింక్ లోదు, మదర్ బి,బొప్పి భాగ్యలక్ష్మి, భవాని, పూదూరి లక్ష్మీనారాయణ,మూడ హనుమాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెచ్చిన ఘనత కెసిఆర్ దే

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్**

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలో పలు వార్డులలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భగా రాఘవ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన ఘనత ముమ్మాటికీ కెసిఆర్ దేనని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన లక్ష్యంగా కెసిఆర్ ఆమరణ దీక్ష చేపట్టారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చివరకు ప్రాణాలను సైతం లెక్కచేయని ఏకైక వ్యక్తి అని అన్నారు. తెలంగాణకు జాతిపిత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అంబుల వేణు, వేముల ప్రసాద్, రుక్మేందర్ బండారి, టీబీజీకేస్ నాయకులు కూసన వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారుడు హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయుడు, చందు నాయక్, తెలంగాణ సురేష్, నాగబాబు, జానీ, వాసా భారతి, భూలక్ష్మి, నగేష్, నవతన్, గౌస్, కొయ్యడ శీను, సురేందర్, రెడ్డి బ్రదర్స్, కరాటే శీను, రమణ, శివశంకర్, మజీద్, గాదం నాగేందర్, నగేష్, ఆవునూరు చంద్రయ్య, తమ్మిశెట్టి అశోక్, అక్బర్, మామిడి శీను, మంజుల, మాధవి, వెంకటేశ్వర్లు, సీతారాములు, కనకయ్య, రామచందర్, బిక్షపతి, రాములు, మూర్తి, లచ్చిరాం, బొట్టు శీను, హైమత్, బొమ్మిడి రమాకాంత్, బొందుగల శ్రీధర్, వాసు మల్ల గౌతం, కంచర్ల రామారావు, నరకట్ల శేఖర్, నిమ్మల శీను, పిల్లి కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబరాలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలలో జాతీయ పతాకావిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, జిసిసి కార్యాలయంలో జిసిసి మేనేజర్ పాపారావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మణిదీప్, స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, కోపరేటివ్ సొసైటీ కార్యాలయంలో చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,లు అమరవీరులకు ఘన నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరణలు చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల రాంబాబు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కక్కిరాల రమేష్, చిన్న శెట్టి యుగంధర్, పసుమర్తి పెద్దబాబు, ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలలో అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణ అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణ మరెన్నో అభివృద్ధి ఫలాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ జి.జగదీష్, సి.అర్.ఓ మురళీకృష్ణ ,ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, రామ్మూర్తి, సౌజన్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావవేడుకలు

**జండా ఆవిష్కరణ చేసిన హెచ్ఎం చంద్రకళ..**



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్ ) –** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దుర్గం గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రూపకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ క్రమంలోనే పలు ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కృషిచేసిన సకల జనులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దిశలోనే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో భాగంగా గిరిజన విద్యార్థిని విద్యార్థుల చదువుల పట్ల ప్రత్యేక కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు రామ్ లాల్‌కు సన్మానం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ఉద్యమనాయకులతో ఆనాడు ఉద్యమంలో పాల్గొన్న ఇల్లందు యువకిశోరం రామ్ లాల్‌పాసిని తెలంగాణ రాష్ట్ర సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు రేగా కాంతారావు సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఇల్లందు ప్రాంతం ఉద్యమ రథసారథులు దిండిగల రాజేందర్, సిలివేరి సత్యనారాయణ తో పాటు సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, మహిళల బతుకమ్మ, బోనాలు, కోలాటాలు, వంట వార్పు తదితర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

# 108 కేజీల బెల్లం, 40 కేజీల పటిక పట్టివేత..

**బజాజ్ ఆటో స్వాధీనం.. ఒక వ్యక్తి అరెస్ట్**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన అజ్మీర గణేష్ నాటుసారా తయారీకి వాడు ముడి పదార్థాలు అయినా బెల్లం, పటికలను రవాణా చేస్తున్నాడన్న కచ్చితమైన సమాచారం మేరకు హేమచంద్రపురం వద్ద కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆటోలో తరలిస్తున్న 108 కేజీల బెల్లం, 40కేజీల పటిక, 5 లీటర్ల నాటుసారాయి పట్టుకున్నారు. గత కొంత కాలంగా అజ్మీర గణేష్ నాటుసారాయి ముడిపదార్థాలు కొనుగోలు చేసి ఆటోలో తీసుకొని అటవీ ప్రాంతంలో బట్టీ పెట్టి నాటుసారా తయారు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో అమ్ముకాలు జరుపుతున్నాడని, అతని మీద కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, ఆటో స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ ఎస్ఐ గౌతమ్ తెలిపారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, శ్రావణి, పార్థసారథి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 3, జూన్, 2025

# మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం- ఎం వెంకటేశ్వర్లు



**ఇల్లందు సూర్య( మేజర్ న్యూస్)–** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా ఇల్లందు కేంద్రంలో కొత్త బస్టాండ్ సెంటర్, గోవింద్ సెంటర్, సుభాష్ నగర్, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్, కొమరారాం తదితర ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేసి ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలాలు ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు.ఈ ప్రచార జాతాలోరాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి,జిల్లా కార్యదర్శి ఇ.హథీరాం,పి. జయరాజు ఇల్లందు మండల అధ్యక్షులు ఏ. రాంబాబు, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, కార్యదర్శి జె శ్రీను కే.శేషగిరి సీనియర్ సభ్యులు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో ఘనంగాతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య పాల్గొని తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి జిఎం కార్యాలయం ఆవరణంలో గల జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బొగ్గుఉత్పత్తి రవాణా, లాభాలు, టర్నోవర్లో అత్యద్భుత వృద్ధిని సాధించిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థలో కొత్త ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని అలాగే డిపెండెంట్ మరియు కారుణ్య నియామక ప్రక్రియ ద్వారా కూడా నిరుద్యోగ వారసులకు ఉద్యోగాలు కలిపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లాభాల బోనస్సు భారీగా పెంచి పంపిణీ చేయడం జరుగుతుందని గతంలో రూ 10,వేలు ఉన్న పండగ అడ్వాన్సును రూ 25 వేలకు పెంచి అందజేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61 సంవత్సరాలు పెంచడం జరిగిందని ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉద్యోగికి కంపెనీ ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ ను పది రేట్లు పెంచి చెల్లించడం జరుగుతుందని ఉద్యోగుల సొంత ఇంటి నిర్మాణానికి రూ 10 లక్షల రుణం వరకు సింగరేణి వడ్డీ చెల్లించే పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని ఉద్యోగులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, తెలంగాణ ఉద్యమంలో సింగరేణి ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఇంక్రిమెంట్ ను కూడా ఇస్తుందని, ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి ఉద్యోగులకు చాలా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, సేవా అధ్యక్షురాలు రమ, కే.ఓసి. పి. ఓ గోవింద రావు, జెకె. ఓసీ పి.ఓ.కృష్ణ మోహన్,ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, డీజియం(సివిల్) రవికుమార్, డిజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారులు సుదాకర్,సాయి స్వరూప్, అజయ్ గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం తరుపున బి.ప్రభాకర్, ఏరియా లోని గనులు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు కార్మికులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం

### నాణ్యమైన విద్యను పొందుదాం

### టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు పిలుపు

### నమోదు కొరకు ప్రచార జాతా




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.సోమవారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా గుండాల మండలంలోని కాచనపల్లి, మామకన్ను, ముత్తాపురం, గుండాలలో ప్రచార జాతర నిర్వహించి గుండాల ప్రధాన కూడలిలో మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని,నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు.ఈ ప్రచార జాతా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి,జిల్లా కార్యదర్శి ఇ.హథీరాం,పి. జయరాజు ఇల్లందు మండల అధ్యక్షులు ఏ. రాంబాబు, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, .కార్యదర్శి జె శ్రీను, శేషగిరి సీనియర్ సభ్యులు రాజమణి, గుండాల మండల ప్రచార కార్యదర్శి రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక ఐదవ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం నాడు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని, ఇందులో భాగంగా ఇల్లు కట్టుకోలేని పేదలకు ఆర్థికంగా సహకరిస్తూ వారు ఇల్లు కట్టుకోవడానికి తోరపాటునిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి ఉండేదని, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేస్తూ వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కాంగ్రెస్ నాయకులు కోళ్ల సూర్యం, జిల్లా శ్రీను కమిటీ సభ్యురాలు జిల్లా భారతి, తదితరులు ఉన్నారు.

# తహశీల్దార్ భగవాన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన లయన్స్ క్లబ్ సభ్యులు..



**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) –** ఇటీవల నూతనంగా మండల తహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన భగవాన్ రెడ్డిని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి తహశీల్దార్ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ భగవాన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు దారా యుగంధర్, మల్కారం మాజీసర్పంచ్ కునుసోతు రూప్సింగ్,అయ్యప్పస్వామి ఆలయచైర్మన్ పసుమర్తి రామభద్రం, రాచూరి వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి భూభారతి రెవిన్యూ సదస్సులు – తహసిల్దార్ భగవాన్ రెడ్డి..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి మండలంలో ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో రెవిన్యూ సదస్సులు నిర్వహించబడతాయని స్థానిక తహసీల్దార్ భగవాన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ రెవిన్యూ అధికారులు నిర్వహించబోయే రెవిన్యూ సదస్సులలో అధికారులు నిర్ణయించిన తేదీలో పట్టా భూములకు పాసు పుస్తకాలు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే పట్టాదారులు వారి భూమికి సంబంధించిన పూర్తి వివరాలతో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ దిశలోనే నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ జెండా ఆవిష్కరణ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలోని వివిధ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను సోమవారము ఆవిష్కరించారు.మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లంకపల్లి. వీరభద్రం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గాంధీ, టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ. తాటిపాముల సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, బేతంపూడి సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు లక్కినేని . సురేందర్ రావు, కోయగూడెం ఓపెన్ కాస్ట్లో ప్రాజెక్టు అధికారి మోహన్ రావు, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బోడు ఎక్స్రోడ్లో ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను, ఆటో యూనియన్లు ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్, నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం

ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :




గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనాలు వ్యవసాయానికి సోపాను ప్రతి పంటలు నాణ్యమైన విత్తనం వాడినపుడు దిగుబడులు కనీసం 10 నుంచి 15 శాతం వరకు పెంచుకోవచ్చు.కార్యక్రమం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అన్ని రెవెన్యూ గ్రామాలలో ముగ్గురు రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేయడం, తదుపరి శాస్త్రవేత్తల సలహాలు సూచనలు ద్వారా గ్రామ స్థాయిలో నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉండేవిధంగా రూపొందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలానికి కేటాయించబడిన విత్తనాలను ఉదయం ఎంపిక చేసినరైతులకు అందజేయడం జరుగుతుంది. ఉదయం 10 గంటలకు రైతునేస్తం కార్యక్రమం తదుపరి పంపిణీ కార్యక్రమం పొన్నెకల్ రైతువేదిక నందు జరుగును. కావున తప్పకుండా హాజరు కాగలరని మనవి...వ్యవసాయశాఖ ఖమ్మం రూరల్.

# భూ సమస్యలు పరిష్కరించుకోండి...

**-ఆంధ్ర బ్యాంక్ సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి.**





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం రూరల్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బోతున్న భూభారతిలో ఏమైనా భూముల సమస్యలు ఉంటే రైతు సోదరులు పరిష్కరించుకోవాలని ఆంధ్ర బ్యాంక్ సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండ లంలోని తెల్దారుపల్లి గ్రామంలో జూన్ 17వ తేదీన రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో భూభారతి సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు గ్రామానికి వస్తున్నారని,ఈ సందర్భంగా గ్రామం లోని రైతు సోదరులు భూములకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూముల సమస్యలు ఉంటే భూభారతిలో పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు వస్తున్నారని పూర్తి వివరాలు వారికి తెలియజేస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

# ఖమ్మం పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ దినోత్సవ వేడుకలు



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.... వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి.... జాతీయ పతాకం ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో శ్రీ చైతన్యకుఆల్ టైం రికార్డ్

ఖమ్మం, ఖమ్మం టౌన్. సూర్య న్యూస్.



జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఖమ్మం శ్రీచైతన్నకు ఆల్ ఇండియా 9 వ ర్యాంకుతో పాటు 1000లోపు 34 ఆల్ ఇండియా ర్యాంకులతో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆలిండియా 10 లోపు 1 ర్యాంకు, 100 లోపు 3 ర్యాంకులు, 500లోపు 16 ర్యాంకులు, 1000లోపు 34 ర్యాంకులు, 2000లోపు 65 ర్యాంకులు, 5000లోపు 111 ర్యాంకులు, 10000లోపు 136 ర్యాంకులు వంటి అత్యుత్తమ ఫలితాల విశ్లేషణతో ఖమ్మం శ్రీ చైతన్య అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విదానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసె తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్స్ విద్యాబోధనను అందిస్తూ, నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ వారి నైపుణ్యతను ఎప్పటికప్పుడు సమిక్షించడం వల్లనే తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సూనాయాసంగా సాధించగలిగారని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టస్ శ్రీ విద్య మాట్లాడుతూ మారుతున్న విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికను తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన తమ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో సునాయాసంగా ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలుగుతున్నారని అన్నారు.ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టస్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టస్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి.హెచ్. చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, డీన్ జె.కృష్ణ, ఎ.జి.యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో అమరవీరుల త్యాగం మరువలేనిది

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :





ఏదులాపురం మున్సిపాలిటీ ఆఫీసులోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆల శ్రీనివాసరెడ్డి జండాను ఎగరవేసి మాట్లాడారు . కోటానుకోట్ల గొంతుకలు ఒక్కటి చేసి , స్వరాష్ట్రం కోసం పిడికిలి బిగించి ఒక్కతాటిపై మహా యజ్ఞాన్ని నడిపించిన మహా నాయకుడు , అపర భగీరథుడు రేవంత్ రెడ్డి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాట్లు తన వంతు పాత్ర పోషించాడని . ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో అమరవీరుల త్యాగం మరువలేనిది . తొలి దశ , మలిదశ ఉద్యమంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని వారి స్ఫూర్తిదాయకమే భవిష్యత్ తరాలకు నాంది పలికి, కార్మికులు కార్యదర్శులు, మున్సిపాలిటీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా రేపటి నుంచి ప్రత్యేక డ్రైవ్ నడుస్తుంది. పరిశుభ్రం చెత్త చెడారం లేకుండా చూడాలని కార్మికులకి ఆదేశించడం జరిగింది. రాబోయే వర్షాకాలం దగ్గర పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ మంచిగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# అవతరణ ఉత్సవాలలో ఆర్ జె సి కృష్ణ

సూర్య ప్రతినిధి

ఖమ్మం





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించిన పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ నగరం లోని 35వ డివిజన్ లో నిర్వహించి న వేడుకల్లో కూడా పాల్గొని జెండా ఆవిష్కరణ గావించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఈ కార్యక్రమం లో బోజెడ్ల రామ్మోహన్,నాయకులు దరిపల్లి శ్రీనివాస్,, కళావతి, రావూరి అరుణ,గండమాళ్ళ సంగయ్య,గుగులోత్ నరేష్,చింతపలి వెంకన్న,గణేష్,కొండం కరుణాకర్,పైడీమర్రి లక్ష్మి,ఎనేకెపల్లి అరుణ,తెలంగామల్లా బద్రి, పగడాల కోటి,ఆళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

కొణిజర్ల సూర్య ( మేజర్ న్యూస్)



తెలంగాణా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాల యాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాము మువ్వన్నెల జెండాను ఎగురవేయగా మండలపరిష్యత్ కార్యాలయంలో ఎంపీడీఓ రోజారాణి ఎగురవేశారు.అంతేకాకుండా మండలంలోని 27గ్రామపంచాయితీ కార్యాలయంలో కార్యదర్శులు మూడురంగుల జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావం విశిష్టత గురించి వివరించారు.ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ ఐ లు రమేష్,అశోక్ కుమార్, ఏ ఎస్ ఓ తిరుపతి రావు, ఏ పి ఏం బట్టు నాగ పుల్లారావు,గిరి,వెంకటకృష్ణ, హనీ ఫ,అనిల్,మల్లేశ్వరరావుకృష్ణ ,అనంతు,మధార్,,జ్యోతినవీన్పాల్గొన్నారు.

# వైరా ఫిషరీస్ కాలనీ పాఠశాలలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పణితి సైదులు**

వైరా టౌన్ (సూర్య న్యూస్):-



స్థానిక మున్సిపాలిటీ పరిధి లో గల ఫిషరీస్ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనితి సైదులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరున్నర దశాబ్దాల కలను నెరవేర్చిన సోనియా గాంధీని గుర్తు చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, విద్యలో మరియు అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి.నరసింహారావు, ఉపాధ్యాయులు బీరెల్లి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆది.రజిని,, కోటేశ్వరరావు,అంగన్వాడి ఫాతిమా,సీతమ్మ,నీలమ్మ, ఫాతిమా,హుస్సేన్ బి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని ప్రజా భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎన్నో ప్రాణ త్యాగాలతో సిద్ధించిందని నీళ్లు నిధులు నియామకాలు ప్రధానాంశాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్రం ఇస్తే తెలంగాణకున్యాయం చేయాలని యూపీఏ చైర్పర్సన్‌గా ఉన్నటువంటి సోనియాగాంధీ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, కింటాకి రూ 500 లు బోనస్, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మయ్య భరోసా, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్లు కరెంటు, అమలు చేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా సంఘం నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కొనుగోలుకు రసీదు తప్పనిసరి - ఎడిఎ సుధాకర్



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** రైతులు కొనుగోలు చేసే ఎరువులు పురుగుమందులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని వ్యవసాయ శాఖ ఏడిఏ బి సుధాకర్ ఎరువులు పురుగు మందుల వ్యాపారులకు సూచించారు. చర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఎరువులు, పురుగుమందుల డీలర్లతో వ్యవసాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఎడిఏ సుధాకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలవనున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే సరఫరా చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అమ్మి రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు కొనుగోలు చేసిన ఎరువులకు పురుగుమందులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, ప్రతి దుకాణం ముందు స్టాక్, ధరల వివరాలు తెలిపే బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల వ్యవసాయాధికారిణి ఎస్ లావణ్య, వ్యవసాయ విస్తరణాధికారులు ఆఫ్రిది, కీర్తి, ఫెర్టిలైజర్ వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తిరుమల, గుండాల పోలీస్ స్టేషన్లో సిఐ రవీందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ పార్వతమ్మ, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు మనీష్ రెడ్డి, గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణయ్య, డిసిసిబి బ్యాంకులో బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. వీరితోపాటు వివిధ గ్రామపంచాయతీ కేంద్రాలలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# ప్రజల ఆశలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి

### తెలంగాణ ఉద్యమానికి కొత్తగూడెం ప్రాంతం నాంది పలికింది

### స్వేచ్ఛాయుత తెలంగాణ ఆవిష్కరించబడాలి

### ఎమ్మెల్యే , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావోత్సవాలు





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రాణ త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి సాధించి, నీళ్లు, నిధులు, నియామకాల డిమాండ్ అమలైనప్పుడే తెలంగాణ ప్రజలు ఆశించిన తెలంగాణ సాకారం అవుతుందని, ఆ దిశగా పాలకులు తమ కార్యాచరణను అమలు చేయాలని ఎమ్మెల్యే , సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ ఉద్యమ అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి తొలి, మలి దశ ఉద్యమానికి కొత్తగూడెం ప్రాంతమే నాంది పలికిందని, ఇక్కడ ప్రారంభమైన ఉద్యమం ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని నింపి రాష్ట్ర సాధనకు బాటలు వేసిందన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాద్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పదేళ్ల పాలన నుంచి విముక్తి లభించినప్పటికి ఉద్యమ ఫలాలు ప్రజల దరిచేరాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో నిటిపారుదల, విద్యుత్, మౌలిక సదుపాయాల వంటి అంశాల్లో అభివృద్ధి జరుగుతున్నప్పటికి అది మరింత వేగంపుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను మరవద్దు

### తెలంగాణ ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** ఆంధ్ర పాలకులతో తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి సిఫారసు చేశారని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పథకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న తెలంగాణ ప్రజలను ఆదుకొని వారి జీవితాల్లో వెలుగు నింపాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆనాడు గరీబి హటావో అన్న పదంతో ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తూ వస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించామని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు వాస్తవాలను బయట ప్రపంచానికి తెలియకుండా కాంగ్రెస్ లో మోసం చేశారని అన్నారు. సోనియా గాంధీ కృషి, పట్టుదల మూలంగానే తెలంగాణ సార్థకమైనదని, ఈ విషయాన్ని బయటకు పోకుండా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో 350 మంది విద్యార్థులు ఆత్మ బలిదానం చేశారని, వీరి బలిదానాలను విన్న సోనియాగాంధీ మనసు చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ మండల అధ్యక్షులు డానియల్, పులి సైదులు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబు, ఐఎన్‌టియుసి ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు ఇమామ్, జాఫర్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, జిల్లా శ్రీనివాస్, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్

### పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు ఉన్న ప్రేమ ప్రత్యేకమైందనీ కరీంనగర్ వేదికగా ఇచ్చిన హామీకి కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సోనియాగాంధీ ఎంతో కృషి చేశారని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు, బలిదానాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేస్తామని 2004లో కరీంనగర్ వేదికగా సోనియాగాంధీ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హోం మంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించి, తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడమే కాకుండా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమె ఎనలేని కృషి చేశారనీ వివరించారు. తెలంగాణ ప్రజలకు ఆమె తల్లితో సమానం అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సాధించుకున్న రాష్ట్రంలో సామాజిక వాదం బలహీనమైందని గత పదేళ్లు స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ప్రజలు కలలుగన్న సామాజిక తెలంగాణ ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని దీనికి అనుగుణంగా రాజీవ్ యువ వికాస్ ద్వారా 5 లక్షల యువతకు ఆర్థిక సాయం, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, రూ.500 వరి బోనస్, సన్న బియ్యం వంటి పథకాలతో పాటుగా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, టెలికాంబోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు బాలా పాసి, కేకే శ్రీను, గొల్ల శ్రీను, తలుగు అనిల్, జానీ భాయ్, ఆకుల సుధాకర్, అచ్చ నాగరాజు, మహిళా కాంగ్రెస్ నాయకులు రమాదేవి, హైమావతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి, పవన్, ప్రణయ్, సాయిప్రకాష్, మహేష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 03 జూన్ 2025

# ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
-ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకు పైగా నిధులను అందించాం
-సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు
-భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

ఖమ్మం (సూర్య బ్యూరో):

గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజక వర్గం వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు రైతులకు సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం రాష్ట్రంలో సంవత్సరానికి ప్రభుత్వం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వీటిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. నిరు పేదలకు ఇచ్చే నిధులు వృథా కావద్దని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామని, జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వారి డివిజన్/వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎటువంటి లబ్ది జరిగిందో వివరాలు సేకరించాలని అన్నారు. పేద ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా మన పాలన సాగాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన పరికరాలు విక్రయించేందుకు ఖమ్మం మహిళా మార్ట్ ను ఇటీవలే మంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం క్రింద 640 మంది పైగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నా మని, వీటిలో 300 పైగా మహిళలు ఉన్నారని, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం వల్ల మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ రంగంలో ఉన్న 55 వేలకు పైగా ఖాళీలను మొదటి ఏడాది లోనే భర్తీ చేసిందని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం 200 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టిందని, ప్రస్తుతం మన జిల్లాలో ఖమ్మం ,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వీటిని నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని, అదేవిధంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత స్కూల్స్ త్వరలో టెండర్లు చేపడతామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పించే పనులు పూర్తి చేశామని అన్నారు. వుయ్ కెన్ లెర్న్ అనే స్కీం క్రింద 60 పాఠశాలల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు నేర్పామని, రాబోయే సంవత్సరంలో 200 పాఠశాలలకు దీన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని, 300 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు సేకరణ పూర్తి చేశామని, రైతులకు రెండు సీజన్లు కలిపి దాదాపు 150 కోట్లకు పైగా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించామని, ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. లాభదాయక వ్యవసాయం ప్రోత్సహించేందు కు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహిస్తుందని, గత 12 నెలల కాలంలో నూతనంగా దాదాపు 30 వేల ఎకరాల రైతులు





ఆయిల్ పామ్ సాగు చేసేందుకు డీడీలు చెల్లించారని కలెక్టర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, గ్యాస్ సిలిండర్ భారం పేదలపై పడకుండా ప్రభుత్వం 500 రూపాయలకే సబ్సిడీతో సరఫరా చేస్తుందని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానం మారిపోతుందని, ప్రజలలో ధైర్యం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో ముందస్తుగా 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, రాబోయే రోజుల్లో అర్హులైన అందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నా మని అన్నారు. మహిళ ఆర్థికంగా స్థిర పడితే కుటుంబం బాగుపడుతుందని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతులు, యువత అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మా పాప- మా ఇంటి మణి దీపం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందించి సన్మానిస్తున్నారని, ఇటువంటి మంచి కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జెడ్పి సీఈవో దీక్ష రైనా మాట్లాడుతూ, ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు జరిగాయని, అమరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత ఐక్యతకు, అభివృద్ధికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వ్యవసాయం, సాంకేతికత, వైద్యం వంటి అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. దేశంలోని ప్రతి అభివృద్ధి ప్రమాణాల్లో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత స్థానంలో నిలుస్తుందని ఆమె తెలిపారు. అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేశారు. మెప్మా క్రింద 178 మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## రిటైర్డ్ ఉద్యోగులకు,యోగ పై అవగాహన సదస్సు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా ఆరవ రోజు పెనుబల్లి మండలం విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి, యోగ పైన అవగాహన కల్పించారు. యోగ సాధనతో పాటు అమృత ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను యోగా ఇన్స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష వివరించారు. నిత్యజీవితంలో అమృత ఆహారం తీసుకోవడంలో ఉన్న సద్గుణాలు ప్రేరేపించబడి మనలో ఉన్న అరిషడ్ వర్గాలన్నిటిని జయించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మనిషి శాంత స్వభావంతో, సత్ప్రవర్తనతో మెలుగుతాడు అని యోగా మాస్టర్ రామకృష్ణ వివరించారు. జూన్ 21వ తారీఖున జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి, ఉద్యోగ సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొనాలని ఆయుష్ విభాగం కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ , ఫార్మసిస్ట్ అఖిల, నారాయణమ్మ , రిటైర్డ్ ఉద్యోగులు చాంద్ భాషా, ముస్తఫా, రిటైర్డ్ సి ఐ నర్సిరెడ్డి, సుంకర సత్యనారాయణ, కురువేటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

**- సోమనాథ్ సిఫారసులను అమలు చేయాలి.**

**- సత్తుపల్లి మండల ప్రథమ మహాసభల లో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రవి.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

నూతన వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని వ్యవసాయ రంగంలో సోమనాథ్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, గిట్టుబాటు ధరలను పార్లమెంట్ మొత్తం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతన్న ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుకలకుంట రవి రైతన్ననికి పిలుపునిచ్చారు . సత్తుపల్లి మండల సత్యం పేట గ్రామంలో కొరసన్న నగర్ లో జరిగిన సత్తుపల్లి మండల మహాసభ మండల అధ్యక్షుడు కందిమల్ల నాగ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రావడానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇవ్వడమే కాకుండా స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకులో వేస్తానని మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు అన్యాయం చేశారని.. ఢిల్లీ కేంద్రంగా 13 నెలలు ఐక్య రైతు ఉద్యమం కొనసాగింది. 750 మంది రైతుల ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేసుకున్నారు.చివరికి రైతాంగనికి క్షమాపణ చెప్పి 3 నల్ల చట్టాలు ప్రకటించారు..కానీ మరో విధంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని నిర్మించి చట్టం చేయడానికి ప్రయత్నిస్తూ రాన్ని ఇది మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు భిన్నం కాదని.. రైతుల్ని అప్పుల భారం




పెంచే విధంగా ఉపయోగపడుతుందని ఉందని దీని వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని.. అట్లాగే ఆదివాసీల, గిరిజన గిరిజన ఇతరులపై పెట్టిన కేసులోప సవరించుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జా లో ఉన్న గిరిజన లకు,గిపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.... అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి ఓగ్గు నాగిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా సున్నం రాజారావు, ఉపాధ్యక్షుడిగా బొజ్జ విశ్వనాథం, కార్యదర్శిగా కొరస వెంకటేష్, సహాయ కార్యదర్శిగా తాటి రాజు, కోశాధికారిగా నడకుదురు భాస్కరరావు తో పాటు మరో పదిమందిని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంపకేశ్వరరావు, గుండు పోలయ్య, జువ్వాజి చిన్నబద్రం, తాటి ముత్యాలు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు,.

## బియన్ వై ఆటిజం, మల్టీ స్పెషాలిటీ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మూడు రోజుల రాష్ట్ర స్థాయి సి. ఆర్.ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా కేంద్రం లోని ఎస్. ఆర్.అండ్ బి. జి. యన్. ఆర్ డిగ్రీ పి.జి కళాశాల ఆడిటోరియం లో స్పెషల్ టీచర్లు ఐ ఈ ఆర్ పి లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని బి. యన్.వై డైరెక్టర్ డా.బి.నాగరాజు ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా ఖమ్మం జిల్లా కేంద్రం లో ఢిల్లీ రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదంతో విజయవంతం నిర్వహించడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ సి.యం. ఓ ఐ.ఈ.డి కోఆర్డినేటర్ వై. రాజశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ లు గా డా.శివరాజ్, డా.సూజన్, డా.సతీష్ డా.నరేష్ లు వ్యవహరించడం జరిగింది. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారికి 18 సి. ఆర్. ఈ పాయింట్స్ రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యస్.సాంబశివరావు , స్పెషల్ టీచర్లు , ఐ ఈ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**ఎర్రుపాలెం, సూర్య మెజర్ న్యూస్ :-**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలం లోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటుగా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండవ తారీకు ను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వాన్ని జరుపుకోవాలని ప్రకటిం చడంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో ని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.తొలుత ఎర్రుపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల స్పెషల్ అధికారి స్వర్ణ విజయచంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మన్నె ఉషా శారద స్వర్గీయ జయశంకర్,తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పోలీస్ స్టేషన్ ఎస్సై. ఎం రమేష్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయము నందు మండల వ్యవసాయ అధికారి సాయిశివ,స్త్రీ శక్తి భవనమునందు ఇందిరా క్రాంతి పథకం ఎపిఎం హరినారాయణ,ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నందు సొసైటీ అధ్యక్షులు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ స్పెషల్ అధికారులు,ప్రభుత్వ పాఠశాలల నందు ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకరరెడ్డి,బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేందర్,ఆర్ ఐ రవికుమార్,నాయకులు ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, చావా రామకృష్ణ,శీలం కవిత, కంచర్ల వెంకట నరసయ్య,పంబి సాంబశివ రావు,మూల్పూరి శ్రీనివాస రావు,కడియం శ్రీనివాస రావు,తల్లపరెడ్డి నాగిరెడ్డి, షేక్ ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణ రావు,ఎస్కే ఇస్మాయిల్,అనుమోలు వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.

# నేడువిద్యుత్అంతరాయం

**వైరాసూర్యామేజర్ న్యూస్::**

నేడుఅనగా ( 03.06.2024) వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ -2 ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఫిషర్ కాలనీ, శాంతి నగర్, సంత బజార, కోటయ్య హాస్పిటల్ ఏరియా, యాదవ్ బజార, మహాలక్ష్మి టెంపుల్ ఏరియా, బీసీ కాలనీ పరిసర ప్రాంతంలో ఉదయం 8.00 నుండి 10.00 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి .

## నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం సూర్యప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ... రేజింగ్ తెలంగాణ 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేసింది ఏ రోజు ఏమి చేయాలనేది ఒక ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎందరో త్యాగ ఫలాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేజింగ్ తెలంగాణ అనే కార్యక్రమాన్ని చేపట్టింది ఈ రేజింగ్ తెలంగాణలో 100 రోజులు కార్యక్రమాలలో భాగంగా ప్రతి డివిజన్ లో శానిటేషన్, మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవం, క్లీన్ అండ్ గ్రీన్ తడి చెత్త పొడి చెత్త,ఈ కార్యక్రమాలు 60 డివిజన్లో నిర్వహిస్తారు.రోజుకి ఆరు డివిజన్లు. 10 రోజులు 60 డివిజన్లో పూర్తి చేయడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, యన్ సి సి మరియు ఎన్జీవోస్, ప్రభుత్వ ఉద్యోగులు మరియు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య ఆధ్వర్యంలో ఎరుపాలెం గ్రామానికి చెందిన నక్క శివనాగరాజుకు ప్రభుత్వ మంజూరు చేసిన 19,500 రూపాయల విలువ గలిగిన చెక్కును లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు చిక్కులు మంజూరు చేయించిన నర్సిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, సగుర్తి సంజీవరావు, దూదిగ%శీ% బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్స్ కాగితాలు పోయినవి

నీలం.వెంకటేశ్వర్లు S/O నీలం. రామయ్య బనిగండ్లపాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా గంపలగూడెం లో గల మా నాన్నగారి యొక్క ఫ్లాట్ వివరాలు ల్యాండ్ సర్వే నెంబర్. 167/18/28/7/87. విస్తీర్ణం496 చ.గజాలు 22/05/2025 న మా నివాసమైన బనిగండ్లపాడు నుండి ఎర్రుపాలెం తాశీల్దార్ కార్యాలయానికి బైక్ పై వెళ్తున్నప్పుడు మా ఫ్లాట్ డాక్యుమెంట్స్ జారిపోయాయి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబర్ ను సంప్రదించండి. సెల్ నెంబర్ 9908705969

# పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

## – డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళు లర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ –2047 విజన్ పాలసీ రూపోందించా మన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు. నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తున్న దని, జిల్లాలో 130 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 43 వేల 647 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు.నిరుపేదలకు ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 9 వేల 326 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా మార్ట్, క్యాంటీన్, 64 స్త్రీ టీ షాపులు ఏర్పాటు చేశామని, 379 లక్షల 43 వేల రూపాయలతో 613 క్యాటిల్ షెడ్లు, 57 లక్షల 13 వేల రూపాయలతో 28 పౌల్ట్రీ షెడ్లు పూర్తి చేశామని అన్నారు. మధిర నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంచేందుకు ఇందిరామహిళా డెయిరీ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 21 వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండు పాడి గేదెలను ఇచ్చి, వారి నుండి పాలు సేకరించి, డెయిరీ ద్వారా ఆ పాలను విక్రయించడం జరుగు తుందని, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా వచ్చే లాభాలు కూడా సంఘ సభ్యులకు జమ చేస్తామని అన్నారు.రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం జిల్లాలో లక్షా 31 వేల 760 మంది రైతులకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం 912 కోట్ల 10 లక్షల రూపాయల రుణ మాఫీ చేసామని అన్నారు. పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి ఖమ్మం జిల్లాలో 2 లక్షల 89 వేల 31 మంది రైతుల ఖాతాలో 259 కోట్ల 74 లక్షల రూపాయలను రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన 28 వేల 407 ఎకరాలకు పది వేల రూపాయల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 32 వేల 102 మంది రైతుల వద్ద నుండి 21 లక్షల 66 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని, జిల్లాలో 47 వేల 494 మంది రైతులకు 136 కోట్ల 33 లక్షల రూపాయల బోనస్ అందించామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న 2118 మంది రైతులకు 21 కోట్ల సబ్సిడీతో 7801 ఎకరాలలో డ్రిప్ సౌకర్యం కల్పించామని అన్నారు.ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో 229 కోట్లతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు తుది దశలో ఉన్నాయని, వైరా పట్టణంలో దాదాపు 28 కోట్లు, మధిర పట్టణంలో 17 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టామని, మధిర పట్టణంలో 128 కోట్ల అంచనాతో చేపట్టిన భూగర్భ త్రాగునీటి సరఫరా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని, జిల్లాలో 25 వేల 230 మంది రోగులకు 61 కోట్ల 86 లక్షల రూపాయల విలువ గల శస్త్ర చికిత్స లను ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా నిర్వహించామని, 130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనాల నిర్మాణం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో మొత్తం 2 వేల 272 ప్రసవాలు విజయ వంతంగా నిర్వహించామని, 23 కోట్ల నిధులతో 50 పడకల ఐసియు వార్డ్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాదనీ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 21 కోట్ల 51 లక్షలు ఖర్చు చేసి 955 పాఠశాలల్లో అభివృద్ది పనులు పూర్తి చేశామని తెలిపారు. వుయ్ కెన్ లెర్న్ అనే వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం పెంపుకు కృషి చేశామని, గత సంవత్సరం 34 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రాబోయే సంవత్సరంలో అన్ని ప్రభుత్వం స్కూళ్లలో చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర ప్రాంతంలో 4 కోట్ల రూపాయలతో, సిరిపురంలో 5 కోట్ల రూపాయలతో, కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం సమీకృత రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలం లక్ష్మీపురంలో, ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథ పాలెంలో, పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్మెంట్ క్రింద ప్రస్తుతం సంవత్సరం జిల్లాలోని 8 వేల 280 మంది ఎస్సీ విద్యార్థులకు 20 కోట్ల రూపాయలు, 17 వేల 177 మంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు 52 కోట్ల 18 లక్షలకు పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద 12 వేల 600 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లక్షల 3 వేల ఎకరాల్లో 2 లక్షల మంది గిరిజన రైతులకు చెందిన భూముల్లో బోర్, సౌర పలకలు అమర్చడం, డ్రిప్ ఇరిగేషన్ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మోడల్ సోలార్ విలేజెస్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని బోనకల్ గ్రామాన్ని సౌర మోడల్ గ్రామాలుగా రూపొందిస్తామని, ప్రధానమంత్రి కుసుమ్ ఏ పథకంలో భాగంగా రాష్ట్రంలో 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సౌర ప్లాంట్లను రైతులకు చెందిన భూముల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత యాసంగి పంట ఎండిపోకుండా సీతారామ ప్రాజెక్టు లు ప్రజా ప్రభుత్వం 100 కోట్ల రూపాయలతో నిర్మించిన రాజీవ్ కెనాల్ ను వినియోగించి లక్షా 25 వేల ఎకరాలను స్థిరీకరణ చేశామని, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్, సత్తుపల్లి యాతాలకుంట ట్రంక్ కెనాల్ పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు.






రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించి రికార్డు సమయంలో పూర్తి చేసి, చెరువులను నింపి ఆయకట్టు స్థిరీకరణ సాధించామని అన్నారు. మున్నేరు నది నుండి పాలేర్ లింక్ కెనాల్ వరకు 102 కోట్ల 92 లక్షల అంచనా వ్యయంతో లింక్ కెనాల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుండి కాపాడడానికి మున్నేరు నది కిరువైపులా ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి 525 కోట్ల 36 లక్షలతో చేపట్టగా, పనులు వేగంగా జరుపుతున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. ఉగాది పర్వదినం నుండి ఖమ్మం జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న 3 లక్షల 84 వేల 734 కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున నెలకు 66 లక్షల 64 వేల 572 కిలోల సన్న బియ్యాన్ని 748 చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు.భూ వివాదాలకు తావు లేకుండా, భూ యాజమాన్య హక్కులు పూర్తిగా పరి రక్షించడానికి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025న ప్రవేశ పెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి 3 వేల 224 దరఖాస్తులను స్వీకరించి, ప్రత్యేక టీముల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తుదారులందరి సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు.మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాన్ని రెండవ పైలట్ మండలంగా ఎంపిక చేసి, రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, జూన్ 3 అంటే రేపటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతులందరి సమస్యలు పరిష్కరించుటకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన కలగాలని, జిల్లా కలెక్టర్ “మా పాప– మా ఇంటి మణిదీపం” అనే కార్యక్రమం చేపట్టి ఆడపిల్ల పుట్టిన ఇంటికి









కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు వెళ్లి, వారికి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పండ్లు ఇచ్చి, వారిని సన్మానించి, ఆడపిల్ల ఔన్నత్యం తెలుపుతూ మంచి సందేశం ఇవ్వడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన రావడంతో పాటు, అమ్మాయిని అబ్బాయి లతో సమానంగా పెంచాలనే భావన ప్రతి తల్లిదండ్రుల్లో కలుగుతుందని, మంచి కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్ ని డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా అభినందించారు.కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల క్రింద ఆడపిల్ల వివాహాల నిమిత్తం ప్రభుత్వం గత సంవత్సరంలో 5 వేల 72 మంది లబ్ధిదారులకు 50 కోట్ల 77 లక్షల 88 వేల 352 రూపాయలు పంపిణీ చేసిందని అన్నారు.కోదాడ–ఖమ్మం నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం 1583 కోట్లతో పూర్తి చేసుకున్నామని, ఖమ్మం–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు నాలుగు ప్యాకేజీల్లో 2925 కోట్లతో పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. ఖమ్మం పట్టణ ముఖ ద్వారమున ఉన్న మున్నేరు నదిపై 180 కోట్లతో తీగల వంతెన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.జిల్లాలోనీ ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, ఇతర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు.దేశ భక్తి గేయాలపై చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.వివిధ శాఖల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల, గృహ నిర్మాణం, రవాణ, అటవీ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, అటవీ, విద్యుత్, మైనార్టీ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డి.ఆర్.ఓ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ. నరసింహా రావు, సంబంధిత అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతిపై యువత ఉద్యమించాలి..

-ప్రజా పోరాటాలకు యువత ఊతం ఇవ్వాలి..
-రాష్ట్రంలో యువతను పాలకులు పావులుగా వాడుకుంటున్నారు.
-సింగరేణి మండలంలో సాగిన యువత డీవైఎఫ్ఐ సైకిల్ ర్యాలీ..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జూన్2)తెలంగాణ రాష్ట్రంలో యువతను పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వాలు.దేశాభివృద్ధికి ప్రతిబంధకమైన అవినీతిపై యువత ఉద్యమించాలని సీపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు.డ్రగ్స్, మద్యంకు యువత బానిసై తమ జీవితాలను విచ్చిన్నం చేసుకుంటున్న సమయంలో డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువతను పెడదారిన పట్టకుండా చేయటానికి చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తుంది.ఈ సైకిల్ యాత్ర సోమవారం కారేపల్లి మండలంలోనికి ప్రవేశించింది. సైకిల్ యాత్రకు ఎర్రబోడులో వివిధ ప్రజాసంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజంతో యువతకు న్యాయం జరుగుతుందన్నారు. యువతఅమరికలు లేని సమాజాభివృద్ధి దృక్పధం కల్గి ఉండాలని ఆకాంక్షించారు.

**చైతన్య సైకిల్ యాత్రకు ఘనస్వాగతం**

యువశక్తి డ్రగ్స్, మద్యం మహమ్మారి నిర్వీర్యం కాకుండదని డీవైఎఫ్ఐ చేపట్టిన చైతన్య సైకిల్ యాత్ర కు కారేపల్లి మండలంలో ఘన స్వాగతం లభించింది. ఎర్రబోడులో ప్రవేశించిన సైకిల్ యాత్రకు ప్రజాసంఘాల నాయకులు ఎదురేగి స్వాగతం పలికారు. ఎర్రబోడులో డీవైఎఫ్ఐ పతాకాన్ని ఎగరవేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషిరుద్దిన్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, శీలం వీరబాబు లు మాట్లాడుతూ పాలకులు యువతను పావులుగా వాడుకుటుంటున్నారని విమర్శించారు. అవినీతి మూలంగానే సమాజంలో డ్రగ్స్ వ్యాప్తి జరుగుతుందన్నారు. ఉద్యోగ ఉపాధి, పారిశ్రామిక రంగ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ తీసువచ్చిన మేకిన్ ఇండియా విఫలమైందన్నారు. మేకిన్ ఇండియా అమలులో చిత్తశుద్ది లోపించటంతో అది విఫలమైందన్నారు. ప్రధాని మోడీ ఏడాదికి కోటి ఉద్యోగాల హామీఊసే ఎత్తటం లేదన్నారు. యువత సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ కొరవడిరదని ఆరోపించారు. రాష్ట్రంలో యువవికాసం పేరుతో హాడావిడి జరుగుతుందన్నారు. దాని అమలు జాప్యంతో యువతలోఅనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరి యువవికాసం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపిఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, కేసగాని ఉపేందర్, డీవైఎఫ్ఐ నాయకులు సత్తెనపల్లి నరేష్, గుమ్మ ముత్తారావు, బద్దు మధు, గడ్డం ఎర్రసాయి, రావులపాటి నాగరాజు, సుంకరి నరేష్, బాదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**- కామేపల్లి ఐకెపి కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని, రాష్ట్ర సాధన కోసం ప్రత్యక్షంగా , తెలంగాణ ప్రజల మనోభావాలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని నాటి కాంగ్రెస్ పార్టీకేంద్ర ప్రభుత్వం, తల్లి సోనియమ్మ దయవలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని, మాజీ జెడ్పిటిసి డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.

జూన్ 2వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ, కామేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎండిఓ, ఐకెపి వెలుగు, ఏవో తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో మరియు ముచ్చర్ల %ఇ%రోడ్డులో నూతనంగా ఏర్పాటైన పురుగుమందుల దుకాణము ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956లో జరిగిన ఆంధ్ర తెలంగాణ పెద్దల ఒప్పందమును ఆంధ్ర నాయకులు ఉల్లంఘించడం వలన తెలంగాణకు సాగునీటి వనరులలో, ఉద్యోగ అవకాశాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తీరని అన్యాయం జరగటం వలన 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం జరిగిందని, నాటి నుండి 1200 మందికి పైగా విద్యార్థులు అమరవీరులయ్యారని, రాజకీయ కుట్రల వలన ఆ ఉద్యమం ఆగిపోయిందని, తరువాత 2000 సంవత్సరం తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టడం జరిగిందని, శ్రీకాంతాచారి లాంటి నిరుద్యోగులు తెలంగాణ కోసం 300 మందికి పైగా బలిదానం చేశారని, కార్మికులు కర్షకులు ఉద్యోగులు, అధికారులు ఒకే తాటిపై నిలిచి మా తెలంగాణ మాకు కావాలని పెన్ డౌన్ కార్యక్రమం, సకలజనుల సమ్మె తదితర కార్యక్రమాల వల్ల ప్రభుత్వాన్ని నిలదీయడంతో, సమస్యను అర్థం చేసుకున్న సోనియమ్మ చలవతో 2014 ఫిబ్రవరి 18 వ తారీఖున ప్రత్యేక తెలంగాణ బిల్లును లోక్ సభలో, తర్వాత రాజ్యసభలో ఆమోదించటం జరిగిందని తెలిపారు. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పతనమవుతుందని తెలిసినా తెలంగాణ కోసం త్యాగం చేసిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. జూన్ 2,2014 న ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం 3లక్షల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్నది. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వలన, చేసిన అరాచకాలు దోపిడీల వలన 10 సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో వెనకబడిపోయింది. ఉపయోగంలో లేకుండా కొన్ని ప్రాజెక్టులను, పథకాలను పెట్టి అధికారులు నాయకులు దోచుకున్నారని, నిరుద్యోగం పేదరికం మాత్రం అంతే ఉన్నదని, వలసలను అరికట్ట లేకపోయిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగుల జీవితాలు ఇంకా రోజురోజుకి కష్టతరం అయ్యాయని విమర్శించారు. ఈ సమయంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి సంక్షేమానికి రైతాంగ అభివృద్ధికి, ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి విద్య వైద్యం కొరకు ఎంత ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మరియు మేనిఫెస్టోలో ప్రకటించకుండానే రాజు యువ వికాసం కింద నిరుద్యోగులకు రుణాల మంజూరు, రేషన్ షాపులలో సన్న బియ్యం ఇంకా బీసీల కు కులగణన జరిపించి 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్లు లాంటి బృహత్తర కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ కామేపల్లి ఎమ్మార్వో ఎండిఓ ఏవో, వెలుగు సీసీలు, కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి, వెటర్నరీ సిబ్బంది, ధరావత్ లాలూ నాయక్, అంబడిపూడి సత్యనారాయణ,మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, వంశీ, మాన్ సింగ్ పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, బండి ఉపేందర్, అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**– ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు**

**-ఖమ్మం రూరల్ మండలంలోని టి.సి. వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఖమ్మం ఆర్డిఓ**

ఖమ్మం (సూర్య బ్యూరో):





ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు అన్నారు. సోమ వారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలంలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాలేరు నియోజక వర్గం వారిగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆర్డిఓ తెలియజేశారు.ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆర్డీవో తెలిపారు .అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలం లో పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ డీసీపీ ల్యాండ్ ఆర్డర్ ప్రసాదరావు అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసులు మినహా ఎవరైనా వాహనాలను ఆపితే చర్యలు తప్పవు అన్నారు రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లల్లో నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.

## నేడు మండలంలో భూభారతి సర్వే ను ప్రారంభించనున్న మంత్రులు.

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-



మండలంలో భూభారతి సర్వే కార్యక్రమాన్ని నేడు మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి భూ భారతి సర్వే కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వివిధ అనుబంధ సంఘ నాయకులు,క్లస్టర్ ఇంచార్జ్ లు,డైరెక్టర్ లు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ నాయకులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని సుధాకర్ రెడ్డి కోరారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

## - అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా







**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సోమవారం సత్తుపల్లి పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ సందర్భంగా స్థానిక బస్టాండ్ రింగ్ రోడ్ వద్ద గల తెలంగాణ అమరవీరులకు టీ జే ఏ సి అమరవీరుల స్తూపం వద్ద సత్తుపల్లి నియో జకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నివాళులు అర్పి ంచినరు. అనంతరం యు పి ఎస్ స్కూల్ లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం కు మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి , మున్సిపల్ ఆఫీస్ ముందు మెయిన్ రోడ్ మీద గల వున్న మన దేశ చరిత్ర కలిగిన మహానీ యులు విగ్రహాలు ఒక్కటిగా అందరి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి స్థానిక మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో 100 అడుగుల జాతీయ జెండా ను ఆవిష్కరించి ప్రజల కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ సిబ్బంది, సత్తుపల్లి పట్టణం, మండలం, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ , గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయ కులు, మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, తెలంగాణ వాదులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనగలరు.

# 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అవగాహన సదస్సు





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రజలకు మెరుగైన సేవలందించాలని మధిర మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్ అధ్యక్షతన కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక తయారుపై సోమ వారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. ప్రణాళిక రూపకల్పనకు వార్డు అధికారులు సంబంధి ,ంచిన వార్డుల్లో పర్యటించి సమస్యలు గుర్తించాలన్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.దీనిలో భాగముగా మున్సిపల్ సిబ్బంది కి, మెప్మా ఆర్పీ లకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేయించి మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు పారిశుధ్యం పై నినాదాలు చేసుకుంటు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమము లో మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, సి.పి.ఎం, సి.పి.ఐ పార్టీ నాయకులు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు , మెప్మా ఆర్పీ లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -తాసిల్దార్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ తాసిల్దార్ ఆఫీస్ లో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది . ఎన్నో పోరాటాలు ఆత్మబలిదానాల తో సాధించుకున్న తెలం గాణ ప్రజా ఉద్యమాలను ప్రజాస్వామిక వాదులను మూలంగా తెలం గాణ ఉద్యమకారులు గెలిపించారు . దేశంలో సుదీర్ఘ కాలం పాటు జరి గిన తెలంగాణ ఉద్యమం శాంతియుతంగా జరిగినప్పటికీ 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానానికి పాల్పడ్డారు సోనియా గాంధీ చొరవ ప్రొ" కోదండరాం ప్రాతినిధ్యం మూలంగా జేపీసీ ఆధ్వర్యంలో తెలంగాణను సాధించుకోవడం జరిగింది . ఈ తెలంగాణను కాంగ్రెస్ పార్టీ నేతృ త్వంలో ప్రగతి అభివృద్ధి ఏకకాలంలో పరుగులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో బలపరుస్తుంది ఇదే క్రమంలో ఆత్మ గౌరవ పోరాటం పోరాటానికి వేదికైనా తెలంగాణ నికార్సైన తెలంగాణ ఉద్యమకారులు పనిచేస్తున్నారు . తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం నే లక్ష్యంగా తెలంగాణ అవతరణ వేడుక వచ్చాను నాగ దారిలో జాతర వచ్చెను ప్రతి పల్లెలో పల్లెలో . జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తాసిల్దార్ ఆఫీస్ స్టాఫ్ మరియు ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాల యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.... వేడు కల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబ వారు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి.... జాతీయ పతాకం ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,అ భిమానులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాల యందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్ర మంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులకు ఇతర సిబ్బందికీ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరులందరికీ ముందుగా శ్రద్ధాంజలి ఘటించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తెలంగాణ ప్రగతి పథంలో నడవడానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాహిత్యం వ్యవసాయం ఆర్థిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం స్వీయ పరిపాలనలో దేశంలో అగ్రస్థానంలో నిలవాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ సత్తుపల్లి మండల ప్రెసిడెంట్‌గా ఐనంపూడి మధు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాసులు సత్తుపల్లి మండల ప్రెసిడెంట్ గా ఐనంపూడి మధు ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత గొప్ప అవకాశాన్ని ఇచ్చిన రాష్ట్ర చైర్మన్ కి మరియు జిల్లా చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనుంచి తన వంతు బాధ్యతగా సమాజంలో ఇక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తానని ప్రభుత్వానికి పేద ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యపై నిరంతర పోరాటం చేస్తూవారికిప్రజాక్షేత్రంలోన్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లోగాల ఆదరణ సేవ ఫౌండేషన్ లో నెల్లి అనూష పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు, స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి నెల్లి అనూష కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలనుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## – జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, జాతీయ జెండానుజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం, రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ పోరాటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండే మొదలైందని గుర్తు చేశారు. ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని, దానికనుగుణంగా అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) జి.నరేందర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.





**–జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఆర్ విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

## –ప్రిన్సిపాల్ ప్రభాకర్

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–**

మణుగూరు ప్రభుత్వ ఐటిఐలో 2025 సంవత్సరం కు ప్రవేశలకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. సోమవారం అయన విలేకరుల తో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఏటీసీ లలో ప్రవేశలకోసం ఈ నెల 2వ తేదీ నుంచి 21వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్ (కోప)లతో పాటు మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1 సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్(1 సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ (1 సంవత్స రం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) (2 సంవత్సరాలు ), అడ్వాన్స్ సి ఎన్ సి మిషనింగ్ టెక్నీష ి యన్(2 సంవత్సరాలు ), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ (2 సంవత్స రాలు), కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసుకున్న వారు. ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ప్రవేశం పొందదలిచినవారు ఆన్లైన్ అప్లయ్ చేసుకొవలన్నారు. ఈ అవకాశాన్ని భద్రాద్రి జిల్లా, పినపాక నియోజకవర్గం లోని యువతి యువకులు సద్వినియోగం చేసుకొలని కోరారు.



# తెలంగాణ అమర వీరులకు జోహార్లు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలు వేసి జాతీయ జండాను ను ఆవిష్కరించారు. పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అధికారి అన్నపూర్ణ జాతీయ జండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ జండాను ఆవిష్కరించి పోలీసు వదనం చేసారు. పోలీస్ స్టేషన్ లో సిఐ ముత్తులింగం జండాను ఆవిష్కరణ చేసి పోలీసు వందనం చేసారు. సహకార సొసైటీ పరపతి సంఘం కార్యాలయం, ఎంఈఓ, ఇతర కార్యాలయాలలో జాతీయ జండాను ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరులకు నివాళ్లు అర్పించారు. తెలంగాణ అమర వీరులకు జోహార్లు ఘటించి వారి త్యాగలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపిడిఓ అన్నపూర్ణ,ఏఎస్ఐ సత్యనారాయణ, ఈవో అరవపల్లి చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, మాలోతు రాధకృష్ణ, మేకతోట్టి కాంత్తయ్య, మిట్టపల్లి కిరణ్, గోగినేని రమేష్,వంగ నిరంజన్, వీరబోయిన ప్రకాష్, మల్లెల రాజా, గోదా చెన్నారావు, గోపిశెట్టి వెంకటేశ్వరావు, కార్యాలయాల సిబ్బంది, పోలీసు సిబ్బంది స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# అంబరాన్నంటిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**–జాతీయ జండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–**

జూలూరుపాడు మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలు శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేసారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి కరుణాకర్ రెడ్డి,జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో సిఐ ఇంద్రసేనారెడ్డి,విద్యుత్తు కార్యాలయంలో ఏఈ ఎస్ సతీష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దీపక్ ఆనంద్,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకటేశ్వర్లు,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి శ్రీనివాస్, అటవీ శాఖ కార్యాలయంలో జి ప్రసాదరావు, సొసైటీ కార్యాలయంలో సెక్రటరీ రమణారెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 వసంతాలు పూర్తిచేసుకుని 12వ వసంతంలోకి అడుగుడిన సందర్భంగా అధికారులు మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేసారు.





# రాధమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ నివాళి

**–సంతాపం తెలిపిన బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–**

సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం సతీమణి రాధమ్మ దశదిన కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతూ చీమలపాటి రాధమ్మ మృతి చెందారు.ఆమె దశదిన కార్యక్రమాన్ని సోమవారం కాకర్ల గ్రామంలో వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. దశదిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాములు నాయక్, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొని రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చీమలపాటి బిక్షం, కుమారులను పరామర్శించి సంతాపం తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లావుడ ి యా సోనీ,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్,ఏన్కూర్ మాజీ మండల అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్,జూలూరుపాడు మండలం నాయకులు కొదుమూరి కోటేశ్వరరావు,ధర్మరాజుల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లికి వినతి పత్రం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

మాజీ సర్పంచులు తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి గత పంచాయతీ పాలకవర్గంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలని కోరుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, కార్యదర్శి గోదా చెన్నారావు, కోమటి ప్రసాద్, దొడ్డపనేని రవి తదితరులు పాల్గొన్నారు.



# వైరా నది బ్రిడ్జి పై ప్రమాదాల నివారణకు మరో బ్రిడ్జి నిర్మించాలి

**-వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయాలి ప్రమాదాలను నివారించాలిసిపిఎం, -వైరా మండల కమిటీ డిమాండ్**



వైరాసూర్యమేజర్ న్యూస్:-
వైరా పినపాక మధ్య గల వైరా నది బ్రిడ్జిపై నిత్యం ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయని ప్రమాదాలు మూలంగా ఎంతోమంది మృత్యువాత పడ్డారని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రమాదాలు నివారణకు అధికారులు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం ఉన్న బ్రిడ్జికి పక్కనే మరో బ్రిడ్జి నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం చేసి 30 40 సంవత్సరాలు కావస్తుందని నాడు రాకపోవాల రద్దీ అనుగుణంగా నిర్మాణం జరిపారని, కానీ నేడు ఈ బ్రిడ్జి నుండి ప్రతిరోజు 70 నుండి 80 వేల వాహనాలు పొరుగు రాష్ట్రాలు అయిన ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ఛత్తీస్గఢ్ లకు రాకపోకలు జరుగుతున్నాయని అన్నారు. వాహనాల రద్దీ దృష్ట్యా ఇరుకు బ్రిడ్జి అయినందున నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతున్నందున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రమాదాలు జరగకుండా క మరో బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులకు ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించడం జరిగిందని ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉంటే ప్రమాదాలు జరిగేవి కావని ఆయన అన్నారు. బ్రిడ్జి పై ప్రమాదాలు కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మరో బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# వైభవంగా ఆంజనేయస్వామి మందిర నిర్మాణానికి శంకుస్థాపన



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో ఆంజనేయ స్వామి మందిర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఉదయం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి మందిర శంకుస్థాపన కార్యక్రమం కార్యక్రమంలో ఎర్రగడ్డ గ్రామ ప్రజలందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు . మొదట వేద పండితుల మంత్రాల నడుమ ప్రత్యేక హోమం అనంతరం పూజా కార్యక్రమలు, పుర ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భూమి పూజ సందర్భంగా 'హనుమాన్ నామ' లయబద్ధమైన మంత్రాలతో ప్రతిధ్వనించాయి. పురాతన మందిరాన్ని తొలగించి అనంతరం దేవాలయ ప్రాంగణం చదును చేసి కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి, పెద్దలు చింతలపూడి రామారావు, బెల్లం శ్రీధర్, అర్తిమల్ల లక్ష్మీనారాయణ ,గద్దల సుధాకర్, బెల్లం విజయ్, తమ్మన అనసూర్య, సోమనపల్లి ఉపేందర్, చీమ లక్ష్మయ్య, గోవింద వెంకటేశ్వర్లు, గోవింద రామయ్య, గోవింద సుధాకర్, గోవింద సహదేవుడు, గోవింద వెంకటనారాయణ, టేకుమట్ల బాబు, పిడియాల రామయ్య, జిల్లా ఉప్పలయ్య ,చిర్ర నవీన్, గోవింద ముత్తయ్య, గద్దల సురేష్, పోలేపొంగు వెంకటేశ్వర్లు, జిడిమెట్ల లక్ష్మయ్య, మల్లెల ఉపేందర్, కె వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

# విత్తు కొద్ది పంట కార్యక్రమంలో పాల్గొన్న :ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరాసూర్యమేజర్ న్యూస్:-
వైరా మండల పరిధిలోని విప్పలమడక గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ యూనివర్సిటీ చేపట్టిన విత్తుకొద్దీపంట కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొనటం జరిగింది . ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులకు వ్యవసాయ యూనివర్సిటీ నుంచి రైతులకు వరి వరంగల్ -44 (సిద్ది) అనే రకం మరియు మదిర 385 అనే రకం (ఎం జి జి 385 )అనే రకాన్ని రైతులకు ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యూనివర్సిటీ నుంచి యూనివర్సిటీలో తయారైన విత్తనాలను రైతు స్థాయిలో రైతులకి ఇచ్చి విత్తనాలను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కి వైరా వ్యవసాయ సహాయ సంచకులు కరుణశ్రీ మేడం, అదేవిధంగా కెవికె శాస్త్రవేత్త చైతన్య, ఉద్యానవన శాఖ అధికారి వేణు, మండల వ్యవసాయ అధికారి మంజూ ఖాన్, మరియు సొసైటీ చైర్మన్ నాయకులు బొర్రా రాజశేఖర్, గాలి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు వెంకట నర్సి రెడ్డి ,మచ్చ వెంకటేశ్వరావు, వ్యవసాయ విశ్వనాధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు వెంపటి కీర్తి ఎస్ సైదులు పరిటాల వెంకన్న నర్సయ్య మేడా రాజేష్ ఆలూరు వాసంతి మరియు రైతులు కొలికొండ వీరభద్రం, శరా బంధీ, షేక్ మౌలాలి, గుత్త రామారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వైరాలో 11వ రాష్ట్ర అవతరణ వేడుకలా?..లేక... 12 వ రాష్ట్ర అవతరణ వేడుకలా?..

**- ఫ్లెక్సీలు చూసి అయోమయంలో నియోజకవర్గ ప్రజలు**




వైరా టౌన్ (సూర్య న్యూస్):-జూన్ 02
జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల కమ్మవారి కళ్యాణ మండపం నందు సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వైరా నియోజకవర్గ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అయితే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఫోటోతో కూడిన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో కళ్యాణ మండపం సింహద్వారం దగ్గర 11వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని,కళ్యాణ మండపం లోపల సమావేశ మందిరం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆయా మంత్రులు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఫోటోలతో కూడిన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో 12 వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.అయితే ఈ వేడుకలకు వచ్చిన ప్రజలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చూసి అయోమయంలో పడిపోయారు.ఇంతకీ మన వైరాలో 11వ రాష్ట్ర అవతరణ వేడుకలా?..లేక..12వ రాష్ట్ర అవతరణ వేడుకలా?..అని కళ్యాణ మండపంలో వేడుకలకు వచ్చిన ప్రజలు అక్కడక్కడ గుంపులు గుంపులుగా కూడి చర్చించుకోవడం కనిపించింది. అసలు ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసింది అధికారులా?..లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా?... సందిగ్ధంలో పడిపోయారు.

# మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ



తిరుమలాయపాలెం సూర్య మేజర్ న్యూస్ :
రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఉపేందర్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేశారని , నియోజకవర్గంలో తన గెలుపునకు శ్రమించారని గుర్తుచేసుకున్నారు.

# తిరుమలయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**



తిరుమలాయపాలెం సూర్య మేజర్ న్యూస్ :
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం గ్రామంలో బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోపాలపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నల్లమల ప్రతాప్ భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొక్కిరేణి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, సీసీ రోడ్డు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

# అవతరణ ఉత్సవాలలో ఆర్ జె సి కృష్ణ



సూర్య ప్రతినిధి ఖమ్మం
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించిన పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ నగరం లోని 35వ డివిజన్ లో నిర్వహించి న వేడుకల్లో కూడా పాల్గొని జెండా ఆవిష్కరణ గావించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఈ కార్యక్రమం లో బోజెడ్ల రామ్మోహన్,నాయకులు దరిపల్లి శ్రీనివాస్,, కళావతి, రావూరి అరుణ,గండమాళ్ళ సంగయ్య ,గుగులోత్ నరేష్,చింతపలి వెంకన్న,గణేష్,కొండం కరుణాకర్, పైడిమర్రి లక్ష్మి,ఎనేకపల్లి అరుణ,తెలంగామల్లా బద్రి, పగడాల కోటి,ఆళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 03 జూన్ 2025

# ఇందిరమ్మ పాలనలో ప్రతి మహిళను కోటీశ్వరాలుగా చేస్తాం ..

**-సత్తుపల్లి ప్రజలను చూస్తే నాలో కొత్త ఉత్సాహం... తుమ్మల**
**- ఈ జూన్ లోనే సత్తుపల్లికి గోదావరి జలాలు..**
**-సత్తుపల్లి ఎమ్మెల్యే ఏది అడిగినా చేస్తా...**
**- ఆగస్టు 15 నాటికి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభం..**
**- ఆమెకు ఇస్తేనే తనకు సీటు ఇవ్వమని ఢిల్లీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశా..,- జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు.... జాగ్రత్తగా ఉండండి..**
**- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మంత్రి తుమ్మల ప్రసంగం..**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఇందిరమ్మ పాలనలో ప్రతి అర్హుడికి సంక్షేమ పథకం అందుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు.. శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం రాణి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ సంబరాల వేడుకల్లో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమల్లో ఏ ఒక్కరిని విడిచేది లేదని స్పష్టం చేశారు.. పదేళ్ల కాలంలో జరగని అభివృద్ధి ఏడాది కాలంలో జరిగేసరికి ఓర్వలేని కొందరు అబద్ధాలు ప్రచారం చేస్తున్నట్లుగా ఆరోపించారు.. సాక్షాత్ రాహుల్ గాంధీ పిలుపుతో కాంగ్రెస్ లో చేరిన తాను మచ్చ పడకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.. ముఖ్యంగా సత్తుపల్లి ఎమ్మెల్యే ఏది అడిగినా చేస్తానని తెలిపారు.. ఎన్నికల సమయంలో ఎంతోమంది ఆమెకు సీటు రాకుండా అడ్డుపడ్డారని, ఆమెకు సీటు ఇస్తేనే తనకు ఇవ్వమని ఖరాఖండిగా చెప్పానన్నారు.. జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల రాబోతున్నాయని, హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు హామీ ఇవ్వని ఎన్నో అమల్లోకి వచ్చాయని, అవి మొత్తం విస్తృత ప్రచారంలోకి రావాలని కోరారు. సత్తుపల్లిలో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు జరుగుతున్నాయని కబురు రాగానే సాయంత్రం మూడు గంటల లోపు తన నియోజకవర్గం ఖమ్మంలో పూర్తిచేసుకుని సత్తుపల్లి చేరానన్నారు.. సత్తుపల్లి వస్తే తనలో కొత్త ఉత్సాహం వస్తుందని ఉద్వేగంగా తెలిపారు.. గడిచిన 70 సంవత్సరాల్లో జరగదు అభివృద్ధి ప్రజల ముందు ఉంచుతున్న సంతృప్తి తనలో ఉందన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన 6 గ్యారంటీల తోపాటు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు, గ్రీన్ ఫీల్డ్ హైవే వంటి బృహత్తర పథకాలు ప్రజల ముందుకు తెస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.. రైల్వే లైన్ కూడా కొవ్వూరు వరకు విస్తరించే ప్రయత్నం జరుగుతుందన్నారు.. అభివృద్ధి చెవిలో ఎక్కడ ఎనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు..

**కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం...**

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో జరిగిన ప్రతి అభివృద్ధి పథకాన్ని ఆమె ప్రజలకు వివరించారు.. ముఖ్యమంత్రితో సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సత్తుపల్లి అభివృద్ధి విషయంలో అందిస్తున్న సహకరానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు... ప్రతి ఇంటి ముంగిట్లోకే సంక్షేమం తెస్తామన్నారు.. కేసీఆర్ ప్రభుత్వం మాదిరి అబద్ధాలు చెప్పమని స్పష్టం చేశారు.. నీటి నుంచి భూభారతి సదస్సులో ప్రారంభం కానున్నాయని తెలిపారు.. అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.. సీతారామతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని, కనిగిరి కొండలను ఎకో టూరిజం పార్కుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.. సోనియమ్మ ఆశయాలకు అనుగుణంగా.. రాహుల్ గాంధీ కలలకు అనుగుణంగా సతపులి నియోజవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు..

**సత్తుపల్లిలో కని విని ఎరగని అభివృద్ధి..**

సత్తుపల్లి నియోజకవర్గంలో కని వినీ ఎరగని అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో సత్తుపల్లి నియోజకవర్గంలోని కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కానున్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్డీవో గౌడ్, నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ పాషా, గాదె చెన్నారావు తో సహా ఐదు మండలాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నాయకులు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో న్యూ ఇరా విద్యార్థుల విజయ దుందుభి

**-విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే రామదాసు నాయక్**

**వైరా టౌన్ (సూర్య న్యూస్):-**

ఆదివారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో న్యూ ఇరా వారి న్యూ లిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఉన్నత ర్యాంకులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఉన్నత స్థాయిలో ఫలితాలు సాధించిన విద్యార్థులను వి కుషల్ (165) ఎం.నాగ యశ్వంత్ (393) రాహుల్ దేవ్ (4068) లను సోమవారం స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే రాంనాయక్ విద్యార్థులను అభినందిస్తూ,మన వైరా ప్రాంతంలో ప్రతిభ గల విద్యార్థులను సానబడుతూ ఇంజనీరింగ్ మెడికల్ యందు అత్యున్నత ర్యాంకులు సాధించడంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తున్న యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీ భూమేశ్వరరావు,శ్రీ సుమన్,ప్రిన్సిపల్ భువన ప్రసాద్,పాల్గొన్నారు.



## సింగరేణిలో ఘనంగా తెలంగాణ సంబురాలు...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్2)తెలంగాణ అవిర్భావ సంబరాలు కారేపల్లి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జీ.సురేందర్, తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ ఎస్.సంపత్‌కుమార్, ఎంఆర్‌సీలో ఎంఈవో జయరాజు, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ బీ. సురేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బ్కెరు గోపి, సోసైటీ కార్యాలయంలో చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు మువ్వన్నల జెండాను ఎగరవేశారు. కారేపల్లి సోసైటీ లో జరిగిన కార్యక్రమంలో చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కారేపల్లి సొసైటీ ద్వారా రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచటం తో పాటు ఇతర సేవలను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసి రైతులకు కావలసిన సేవలను అందుబాటులో ఉంచటం జరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు ధరావత్ మంగీలాల్, డ్కెరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్ మర్సకట్ల రోశయ్య, కొత్తూరు రామారావు, డేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కోసం ప్రాణం ఇచ్చైనా కాపాడుకుంటా

**-పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



బీఆర్ఎస్ కార్యకర్తల కోసం ప్రాణం ఇచ్చైనా కాపాడుకుంటానని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి అన్నారు.మండలం లోని కొత్తకొత్తూరు లో సోమవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ...మా కార్యకర్తలను హింసిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మీరు ఒక దెబ్బ కొడితే...రెండు దెబ్బలు కొడతాం అన్నారు. నా దగ్గర డబ్బులు లేకపోయినా...నా చేతనైన సహాయం చేస్తానని అన్నారు.రాజకీయాల శాశ్వతం కాదని.. మన మంచితనమే శాశ్వతం అన్నారు.కాంగ్రెస్ వైపు 10 శాతం కూడ ప్రజలు లేరని అన్నారు.రానున్న ఎన్నికలలో విజయం మనదేనని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టారని అన్నారు.కనీసం 2 శాతం మంది తాను మంచి చేయలేదని -చెబితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. జడ్పీ వైస్ మాజీ చెర్పన్ మరికంటి దనలక్ష్మి, మండల అధ్యకుడు ఉన్నం బ్రహ్మయ్య, సొసైటీ చైర్మన్ లు నాకు బండి శ్రీనివాసరావు కోటి సైదా రెడ్డి, షేక్ హుస్సేన్,ప్రవీణ్, యాతాకుల భాస్కర్, గొలుసు రవి,మాదాసు ఆదాం,దాసరి ఉదయ్,దేవరశెట్టి మురళి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో సిబ్బందీ పనితీరు బేష్

**-అనాసాగారంకు ఉత్తమ సేవలు అవార్డు అందజేత**

**-అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిబ్బంది రైతులకు మంచి సేవలు అందించినట్లు అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జీ బొడ్డు సంతోష్ ను ఉత్తమ సేవలకు గాను ఘనంగా సన్మానించారు.ప్రశంస పత్రం ను అందించారు. సోమవారం కొనుగోలు కేంద్రాల పై సమీక్ష అనంతరం పని తీరు కనపరిచిన.సిబ్బంది ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు సెంటర్ ఇంచార్జీలు మంచి సేవలు అందించారని అన్నారు.ఇటు ప్రభుత్వం కు అటు రైతులకు రైతులకు మధ్య వారధి గా నిలిచి ఆదర్శంగా పని చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మేనేజర్ కె సందీప్,వినోద్ గోపి,శివ,ప్రసాద్ రెడ్డి, పెరుగు నాగరాజు,వెలిశాల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలలో రాష్ట్ర ఆవతరణ వేడుకలు

**నేలకొండపల్లి సూర్యా మేజర్ న్యూస్**




మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...రాష్ట్ర ఆవతరణ ఆవశ్యకత ను వివరించారు.మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కార్యాయలం లో జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ,తహశీల్దార్ కార్యాలయాలలో జెండా ను ఎగురవేశారు.ఆయా పంచాయతీ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## గిరిజన దర్బార్‌లో వచ్చే సమస్యలు త్వరగా పరిష్కరించాలి

### ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



**భద్రాచలం ,సూర్య (మేజర్ న్యూస్) –** సుదూర ప్రాంతాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యలపై అర్జీలు పెట్టుకోవడానికి వచ్చే గిరిజనులకు వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యూనిట్ అధికారులకు ఆదేశించారు. గిరిజనుల సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎఫ్డిసి ఉదయ్ కుమార్, డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏవో సున్నం రాంబాబు,ఏ సీఎంఓ రమేష్, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ ఈ ఓ లింగ నాయక్, జేడీఎం హరికృష్ణ, ఇతర విభాగాల సిబ్బంది నరేందర్, జోగారావు, భార్గవి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసెసింగ్ పత్రాలను అందజేసిన ఇబ్రహీం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు స్థానిక 7 వ వార్డ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, మొహమ్మద్ ఇబ్రహీం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసెసింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రాజూరి మంజుల, గోపగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు -తహశీల్దార్ శ్రీనివాస్




**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండలం లో మంగళవారం నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని మండల తహశీల్దార్ టి శ్రీనివాస్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను 3వ తేదీ నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.⁻ంవిన్యూ సదస్సులను తమ రెవెన్యూ సిబ్బంది ద్వారా ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్ణయించిన తేదీ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ భూభారతి సదస్సులో పట్టా భూముల, పాసుపుస్తకం, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. దరఖాస్తుదారులు నింపవలసిన దరఖాస్తులు రెవెన్యూ శాఖ ద్వారా అందించడం జరుగుతుందన్నారు.పట్టదారులు వారి భూముకి సంబంధించిన ఆధారాలతో దరఖాస్తు చేసుకొనవచ్చుని,భూముల వివరాలను సరిచూసుకునేందుకు రెవెన్యూ భూ భారతి సదస్సును నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మండలంలో ఘనంగా 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో, పలు ప్రభుత్వ కార్యాలయంలో,11 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్స్, కార్యదర్శులు, సంబంధిత అధికారులు సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ప్రతి ఒక్కరి పోరాట ఫలితమేఈ స్వరాష్ట్ర అవతరణ దినోత్సవం అని, తెలంగాణ సాధనలో అమరులైన అమరుల త్యాగాలు వృధా కాలేదని తెలిపారు. దేశంలోనే తెలంగాణ అభివృద్ధి దిశగా మొదటి స్థానంలో ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్స్ కృష్ణ, బాలాజీ, సెక్రటరీలు శ్రీనివాస్ రెడ్డి, సురేష్, రమేష్, సిపిఐ మండల కార్యదర్శి మురళి, నాని, రామకృష్ణ, సురేష్, కిషోర్, శివ, షరీఫ్, నరేందర్, విమల, కృష్ణ, రాణి, వెంకటేష్, విమలమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని ఏకాగ్రత కోల్పోకుండా చదువు పట్ల మక్కువ చూపాలి

### భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి జీవితాన్ని సార్థకత చేసుకోవాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

### ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేత



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** ప్రతి విద్యార్థిని ఏకాగ్రత కోల్పోకుండా తోటి స్నేహితులను మంచివారితో స్నేహం చేసుకొని చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో అశ్వరావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి (పివిటిజి హాబిటేషన్)కి చెందిన యాట్ల ధనలక్ష్మి అశ్వరావుపేట మండలం మామిళ్ళగూడెంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ టి టి డబ్ల్యూ ఆర్ జె సి (సి ఓ ఈ) హయత్ నగర్ లో చదివి, బీటెక్ గేట్ ఎంట్రెన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 8300 ర్యాంకు రావడంతో బీటెక్(ఈసీఈ) సీట్ రావడం జరిగిందని, ప్రస్తుతం ఆ విద్యార్థిని మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సత్తుపల్లిలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాదని, ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి రూ 54,500లు విలువగల ల్యాప్ టాప్‌ను అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన ఆమెకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సమక్షంలో ల్యాప్టాప్‌ను అందించి, ఈ విద్యార్థినీ పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకుతో మదర్ తెరిసా ఈసీఈ లో సీటు రావడానికి కృషిచేసిన తల్లిదండ్రులను, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను, విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలకు ప్రశంస పత్రాలు అందజేత



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థినిలకు ప్రశంస పత్రాలు, నగదు పురస్కారాలు అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి. బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలకు వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయుల సమక్షంలో అందించారు.మాడే మౌనిక ఏ జి హెచ్ ఎస్ అంకంపాలెం 575 మార్కులు, సోయం స్రవంతి 569 మార్కులు, ఈసం నందిని 561 మార్కులు, కాకా మౌనిక 561 మార్కులు, పూలమాద్రి శ్రీజ 560 మార్కులు, ఉమ్మల మహాలక్ష్మి 528 మార్కులు, యాట్ల లిఖిత 524 మార్కులు,భోగి సాయిమణి ఏ జి హెచ్ ఎస్ అశ్వరావుపేట 566 మార్కులు, పాలంచ చంద్రహాసిని ఏజీహెచ్ఎస్ మంగువాయి బడవ 564 మార్కులు సాధించినందుకు వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలతో పాటు నగదు పురస్కారాలు అందించారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి అమరుల త్యాగం మరువలేనిదన్నారు.స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడిన సకల జనులు, అన్ని వర్గాలకు ఉద్యమాభివందనాలు తెలియజేసారు.పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపిస్తూ,పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేసారు.మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందన్నారు.పార్టీ అధిష్టాన పెద్దలు సోనియా గాంధీ దృఢ సంకల్పంతో నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించే క్రమంలో యువత విద్యార్థులు మేధావులు తమ ప్రాణాలను సైతం కోల్పోయారని, అమరవీరుల త్యాగాలతో,బలిధానలతో తెలంగాణ సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల ఎ ా రీ ష్ , చ ా డ ం నరసింహారావు,దుద్దుకూరి శ్రీనివాసరావు, మంద బాబు, షేక్ నాగుల్ మీరా,మెంతుల కృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు, హలవత్ రఘు,అమ్రు నాయక్,గూగులోత్ ప్రియాంక నాయక్,ఆర్కే నాయుడు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం ఏరియాలో 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం జీఎం ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ పతాక ఆవిష్కరణను జాతీయ గేయాన్ని ఆలపిస్తూ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ సెంటర్ లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ తల్లికి, ప్రొ.జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి అలంకరించారు.అలాగే అమరవీరుల స్తూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ ప్రారంభించడం జరిగింది. అదే విధంగా ఉదయం ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పదంతో 12 సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని అన్నారు. సిఎండి ఎన్. బలరాం దిశా నిర్దేశానుసారం తెలంగాణ రాష్ట్రంలోనే సింగరేణి సంస్థ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు అలాగే ప్రగతివనం నందు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రగతివనం రుద్రంపూర్ నందు సాయంత్రం ఏడు గంటల నుండి వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను అలాగే ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జక్కుల గట్టయ్యను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి షాలేం రాజు, ఎస్ఓటు జీఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వట్టికొండ.మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్, అధికారులు సిహెచ్ రామకృష్ణ, కే హనా సుమలత, కే సూర్యనారాయణ రాజు, బి.రవీందర్, బి.శివకేశవ రావు, ఎన్ యోహాను, టి. సత్యనారాయణ, ఎం. వెంకటేశ్వర్లు, మదన్మోహన్, బి. మాధవ్, కే. శేష శ్రీ, ఎం మురళి, బి.తౌరియా, యూ అభిలాష్, సేవా సెక్రటరీ వై అనిత, జీఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీలు కే. సౌజన్య, సిహెచ్. సాగర్, ఇతర అధికారులు , జీఎం కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జయరాజుకు రాష్ట్ర ప్రభుత్వ బహుమతి : పలువురి అభినందనలు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రజా పోరాటానికి స్ఫూర్తిని అందించిన కవి, రచయిత, గాయకుడు, ప్రకృతి తత్వవేత్త, ప్రముఖ అంబేద్కరిస్ట్, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు జయరాజును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించి, రూ 1కోటి నగదును అందించింది. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు నగదు బహుమతిని సోమవారం హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సత్కరించి నగదును అందించారు. జయరాజు భద్రాద్రి జిల్లాకు సింగరేణి కార్మిక ఉద్యమ నిర్మాతగా చిరపరిచితులు.ఈ బహుమతిని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని జయరాజుకు జాతీయ బాలోత్సవ కన్వీనర్ డా. వాసిరెడ్డి రమేష్ బాబు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు.. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి రిటైర్డ్ ఏజీఎం గోనె శ్రీకాంత్, సింగరేణి రిటైర్డ్ జీఎం. శనగ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, మెడికేర్ అధినేత డాక్టర్ వి ఉపేందర్ రావు, డాక్టర్ కనకరాజు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. బి. కృష్ణయ్య, ప్రధానమంత్రి మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు ముస్తఫా, డాక్టర్ స్వామి, ప్రముఖ గాయకులు మేదర వెంకట ముత్యం, సింగరేణి డీజీఎం చంద్రమౌళి, ప్రముఖ పత్రిక బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు కేహెచ్ ప్రసాద్, కోఆర్డినేటర్ సుగుణారావు అభినందనలు తెలియజేశారు.

# దేశంలో అన్ని రంగాలలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం - మండె



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని హౌసింగ్ బోర్డు లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశం లో అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, వ్యవసాయ రంగం ఇంకా అభివృద్ధి చేందాలని కోరారు. రైతు బాగుంటేనే దేశ ప్రజలందరు బాగుంటారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 వ సంవత్సరం లో అడుగుపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే ఈ స్వరాష్ట్ర అవతరణ దినోత్సవం అని, తెలంగాణ రాష్ట్ర అమర వీరులా త్యాగాలను వృధా కాలేదని, కొట్లాడి తెచ్చుకొన్న మా స్వరాష్ట్రం అన్ని రంగాలలో ముందంజలో ఉండేలా ప్రతి పౌరుడు తమ కృషి చేయాలని కోరారు. కొత్తగూడెం సొసైటి ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలు అందజేయి స్తామని, రైతులందరికి తెలంగాణా రాష్ట్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ భూక్య రాంబాబు, సొసైటి డైరెక్టర్ తీట్ల విజయకుమారి, పొటు వెంకటేశ్వర రావు, సంఘ సిబ్బంది, రైతులు అజ్మీర మంగిలాల్, రైతులు పాల్గోన్నారు.

# టీబీజీకేఎస్ ఆఫీసులలో జాతీయ జెండా ఆవిష్కరించిన టీబీజీకేస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ లు గడప రాజయ్య,తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేట్, ఏరియాల్లో టీబీజీకేఎస్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్ బ్రాంచ్ సెక్రటరీ, శివకుమార్ బ్రాంచ్ సెక్రటరీ, అశోక్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, పిట్ సెక్రటరీ కుమార్, స్వామి, యూసుఫ్, తొగర రాజశేఖర్ , సూరిబాబు, అన్వర్ కాజా, కాజా భక్ష, మధుసూదన్ రావు, పూర్ణ చంద్ర రావు, సురేష్ అశోక్, బషీర్, రామ్ కుమార్, సురేందర్, దేవదానం, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడే "భూ భారతి"రెవెన్యూ సదస్సు-2025

## దరఖాస్తులు స్వీకరణ: తాసిల్దార్ కృష్ణ



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండలంలో అన్ని గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీలలో రైతు ఎదుర్కొంటున్న "భూ" సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా రూపొందించిన అమలుకు వచ్చిన నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి చట్టం 2025 అమలులో భాగంగా చుంచుపల్లి మండల తాసిల్దార్ కృష్ణ అధ్యక్షతన ఈనెల 3వ తేదీ నుంచి 18 వరకు, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడు రెవెన్యూ సదస్సులలో సంబంధిత రెవెన్యూ అధికారుల ద్వారా భూమికి సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రైతుల, ప్రజల నుండి దాదాఖాస్తులు స్వీకరించబడును అని మండల తాసిల్దార్ కృష్ణ ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో న్యూస్టార్ క్రీడాకారిణి బంగారు పతకం



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్-2025 పోటీల్లో భద్రాద్రి. న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ క్రీడాకారిణి ప్రతిభ చాటింది. ఆదివారం సికింద్రాబాద్ జింకానా క్రీడా మైదానంలో ముగిసిన ఈ పోటీల్లో షాట్ పుట్ విభాగంలో బంగారు పతకం సాధించింది అని న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ జాతీయ క్రీడాకారుడు మహమ్మద్ బాబ్జీ తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా సెక్రెటరీ మహిధర్ యువజన క్రీడల అధికారి ఎం.పరందామరెడ్డి, జిల్లా తడిక అసోసియేషన్ సెక్రటరీ కే.మహిదర్ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ జె.సారంగపాణి, కోచ్లు డి.మల్లిఖార్జున్,సుప్మ భాయ్, వంశీ క్రీడాకారునికి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రుద్రంపూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) : మండలంలోని రుద్రంపూర్లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంకు బాపన అనుదీప్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట సాధనలో రుద్రంపూర్ ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని వారు తెలిపారు. తెలంగాణ సాధనకై రుద్రంపూర్ జేఏసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. ఆరోజు పోరాట ఫలితమే స్వరాష్ట్రం ఏర్పడి ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్‌)– దమ్మపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్‌ఎస్‌ పార్టీ ఇంచార్జ్‌, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ,ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి తెలంగాణ కోసం అమరులైన అమర వీరులకు నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండా, బిఆర్‌ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు,సోయం వీరభద్రం,మండల బిఆర్ఎస్‌పార్టీ కార్యదర్శి దొడ్డ రమేష్,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ శిశు సంక్షేమ శాఖ జిల్లా కో ఆర్డినేటర్ తూత నాగమణి, దారా యుగంధర్,మాజీ ఎంపిటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, జలగం వాసు,రావుల శ్రీను,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీను,మాజీ సర్పంచ్లు ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,తోట రాజు,ఆటో శ్రీను, పాకనాటి శ్రీనివాస రావు, బండే, అడపా కృష్ణయ్య, అబ్దుల్ జిన్నా, నాగరాజు, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య,తాళ్ల వెంకటేశ్వరావు, మహేష్,పాస్యం ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు సత్య, వల్లెపు నాగేశ్వరావు,కోర్స వెంకటేశ్వరావు, కొలూరి నాగయ్య, సిద్దిని రాముడు, తోట శ్రీను, పండు, కిట్టు, లక్ష్మీనారాయణ, రాజా, రాజేష్ కుమార్,వాడపల్లి నాని పాల్గొన్నారు.



# ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

## ప్రభుత్వం నిర్దేశించిన కొలతలతో లబ్ధిదారులు ఇండ్లను నిర్మించుకోవాలి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ శైలిపై అవగాహన కల్పించేందుకు ఈ మోడల్ హౌస్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇంటి కలను నెరవేర్చుకొనే అర్హులైన లబ్ధిదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణ సూచనల కోసం ఈ మోడల్ హౌస్ ఉపయోగకరంగా మారనుందన్నారు. ఎంపికైన ప్రతిఒక్కరు ఈ నమూనాను పాటు ప్రభుత్వం నిర్దేశించిన కొలతలను అనుసరించి తమ ఇండ్లను నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు నివాస హక్కు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రరెడ్డి, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, పిఏసిఎస్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్,జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమని, ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెంలో1969 ప్రత్యేక తెలంగాణ సమితి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సింగరేణి సీ, ఎండి డి బలరాం నాయక్ జాతీయ జండా ఎగరవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. 1969 ప్రత్యేక తెలంగాణ సమితి ఆ సంఘ కార్యదర్శి కెజిఎస్ మ్యాచ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో గల చిల్డ్రన్ పార్క్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి మేనేజింగ్ అండ్ డైరెక్టర్ బలరాం నాయక్ హాజరైయ్యారు. అనంతరం ఆ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో వీరంతా కూడా వారి ప్రాణాలను లెక్కచేయకుండా ఈ పోరాటంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడంలో వీరి పాత్ర కీలకమని అన్నారు. 1969 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడుటలో కొత్తగూడెం జిల్లాలో జరిగిన కాల్పుల్లో అమరులైన రామచందర్, దస్తగిరి లను గుర్తుచేసుకొని నివాళులర్పించారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పాటుపడిన వీరందరికీ ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి ఫలాలు వీరందరికీ అందేలా ప్రతి ఒక్కరు వరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కేజీ ఎస్ మాథ్యూస్ , ఎండి గౌస్ , ఎన్ మంగపతి, జి లక్ష్మీనారాయణ, పి వీరస్వామి , కే కొమరయ్య , పి రామచందర్, ఎన్ కామేశ్వరరావు, ఆ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న టిబిజికెఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**కాపుకృష్ణ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ...**

**దీక్ష పోస్టర్ ఆవిష్కరించిన రేగా, వనమా**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు చేస్తున్న నిరాహార దీక్ష కార్యక్రమ చేపట్టినట్లు రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ పేర్కొన్నారు. దీనిలో భాగంగా దీక్ష పోస్టర్ ను కాపు కృష్ణ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు , మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, మచ్చా నాగేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగల రాజేందర్, భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రామకృష్ణ, మాజీ తాజా మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ వైస్ చైర్మన్ దామోదర్, జిల్లా పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కూసాన వీరభద్రం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రంగనాథ్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, గడప రాజయ్య కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, తుమ్మ శ్రీనివాస్ కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్, జాఫర్ హుస్సేన్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్, అశోక్ బ్రాంచ్ సెక్రెటరీ, శివకుమార్ బ్రాంచ్ సెక్రెటరీ, అశోక్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ, పిట్ సెక్రెటరీ కుమార్, స్వామి, యూసుఫ్, తొగర రాజశేఖర్ , సూరిబాబు, అన్వర్ కాజా, కాజా భక్ష, మధుసూదన్ రావు,పూర్ణచంద్రరావు, సురేష్ అశోక్, బషీర్, రామ్ కుమార్, సురేందర్, దేవదానం, నారాయణ, పాల్గొన్నారు.

# జగ్గారంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అధికారులు ప్రజలు



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని జగ్గారం పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ 12వ అవతరణ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, చిత్రపటానికి పూల మాలతో నివాళు లర్పించారు.అదేవిధంగా తెలంగాణ కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరులకు జోహార్లు నివాళులర్పించారు.ఈ కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజన నాయకులు కారం శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం కోసం నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు, కార్మికులు, కర్షకులు, అనేక వృత్తిదారులు పోరాట ఫలితమే నేటి ఈ తెలంగాణ రాష్ట్రం అన్నారు. రాష్ట్రం ఏర్పాటు కోసం నేను పాల్వంచ డివిజన్ కన్వీనర్ గా ఆనాడు పనిచేసి ప్రజలలో చైతన్యం నింపుతూ ఉద్యమంలో పని చేసినట్లు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఊకే.వెంకటేశ్వర్‌రావు వంకా జానకిరాముడు, కల్లూరి. రాజేష్, వంక వెంకటేష్, సోయం భద్రయ్య,సోయం ఎర్రప్ప, ఉపాధ్యాయులు జగన్మోహన్ రావు,అచ్చియ్య, తాటి జయ, కుర్సం వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**అన్నిప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో రెపరెపలాడిన జాతీయ జెండా**

**అంబరానంటిన సంబరాలు**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు భద్రాచలంలో ఆర్డీవో, ఏఎస్పీ,ఎమ్మార్వో, స్థానిక పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటుకార్యాలయలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి అంబరాన్ని అంటే ఎలా గా సంబరాలు జరుపుకున్నారు.ఈ నేపథ్యంలో ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి,రాహుల్ జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా ఐటీడీఏ పీవో బి, రాహుల్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అమరవీరుల స్థూపం కు తెలంగాణ తల్లి విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మూడు రంగుల జాతీయ పతాకాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి,రాహుల్ ఎగురవేసారు.అనంతరం అయన మాట్లాడుతూ భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి, సంప్ర దాయాలతో జీవిస్తున్న గిరిజనులు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం , ఉద్యోగం, వ్యవసాయం ,మౌలిక వసతులు సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నాననిఅన్నారు. ప్రభుత్వాలు ఐటీడీఏలను ఏర్పాటు చేసింది.గిరిజనుల అభివృద్ధి,సంక్షేమం కోసమే నని, గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా ఐటిడిఏ లు పనిచేస్తాయని ఆయన తెలిపారు.గిరిజనులకు విద్య,వైద్య%శీ%, ఉద్యోగాలు, సంక్షేమం అభివృద్ధి, ఉపాధి అవకాశా లు కల్పించడమే ధ్యేయం గా ఐటీడీఏ పనిచేస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.. విద్య ఉన్నత స్థానానికి తీసుక వెళుతుందని అందుకే విద్యార్థిని,విద్యార్థులకు పునాది నుండి విద్యాభ్యాసం మెరుగుప ర చ డటానికి, నిపుణులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. ఆంగ్లభాష నైపుణ్యం పెంపుదలకు గణితం, ఆంగ్ల భాష పై పట్టు ఉండేలాగ ఐటీడీఏ ద్వారా వేదిక్ మ్యాథ్స్ కార్యక్రమంలో రూపొందించి విద్యార్థుల సృజనాత్మక శక్తి ఆంగ్ల భాష పై ఆసక్తి పెంపొందించడం జరిగిందని అన్నారు.2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక అధికారులచే,పర్యవేక్షణ జరిపి 2,6,57 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 2,480 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 93.5% ఉత్తీర్ణత సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు 26 గిరిజన విద్యా సంస్థలు 100% శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా 3,5,8 తరగతిలో అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్లు ఇచ్చి దరఖాస్తు చేసుకున్న వారికి అర్హతను బట్టి లక్కీ డిప్ ద్వారా 167 మంది గిరిజన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. క్రీడా పాఠశాలల ద్వారా వివిధ క్రీడలలో తర్ఫీదు ఇచ్చి గిరిజన విద్యార్థినీ విద్యార్థులను నిష్ణాతులను చేసి ఉట్నూర్ నందు జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలలో భద్రాచలం జోన్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని అన్నారు. గిరిజన బీఈడీ కళాశాలలో వంద మంది విద్యార్థులకు వితౌట్ ఎంట్రన్స్ తో మెరిట్ ఆధారంగా నేరుగా ప్రవేశం కల్పించామని,2022-24 విద్యా సంవత్సరంలో 100%శాతం విద్యార్థు లు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన గిరిజనులకు (వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు, వ్యవసాయం అనుబంధ రంగాలకు 21-60 సంవత్సరాలు) ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనికిగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు (11311) యూనిట్లకు గాను సబ్సిడీ విలువ రూ .123.36 లక్షలను లక్ష్యాలను నిర్దేశించగా, 21877 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలియజేశారు... ఖమ్మం జిల్లాకు (5751) యూనిట్ల గాను సబ్సిడీ విలువ రూ. 6273 లక్షలను లక్ష్యాలను నిర్దేశించగా, 14,002 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుదారుల అర్హతల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి, విడతల వారీగా యూనిట్లు మంజూరు, గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు.జూన్ నెలలో రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు, జులై నెలలో లక్ష నుండి రెండు లక్షల వరకు, ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో 2 లక్షల నుండి నాలుగు లక్షల వరకు లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. ట్రైకార్ పథకం ద్వారా గ్రామీణ రవాణా పథకమునకు గాను (05) టాటా గూడ్స్ వాహనములు మంజూరి కొరకు అర్హత కలిగిన గిరిజన లబ్ధిదారులను గుర్తించి యూనిట్ విలువ రూ. 39.70 లక్షలతో స్థిరీకరణ చేయడం జరిగిందన్నారు. యం యస్ యం ఈ యూనిట్లకు రూ. లక్షల సబ్సిడీ విడుదల చేసి నిర్మాణరంగం, పాడి పరిశ్రమ,ఆహార ఉత్పత్తి మొదలైన రంగాలలో యూనిట్లు స్థాపించడం జరిగింది. మూతపడిన (3) యూనిట్లను గుర్తించి అట్టి జె ఎల్ జి గ్రూపులతో సమావేశం నిర్వహించి ఒక్కొక్క గ్రూపుకు అడ్వాన్స్ రూ.5.00 లక్షల విడుదల చేయడం జరిగింది, ఇప్పుడు ఉత్పత్తి ప్రారంభించి మార్కెట్లో అమ్మడం జరుగుతుందని అన్నారు. రామాలయం రోడ్ లో మూడు దుకాణాలను, గిరిజన మ్యూజియం రామాలయం ఆవరణలో రెండు దుకాణాలను ఏర్పాటు చేసి సందర్శకులు యాత్రికులకు ఉత్పత్తులను విక్రయించడానికి ఎం ఎస్ ఎం ఈ స్టాల్లను ప్రారంభించడం జరిగిందని, అన్ని ఎం ఎస్ ఎం ఏ ఆహార ఉత్పత్తులు శిల్పారామం హైదరాబాదులోని వివిధ ప్రదర్శనశాలలో విక్రయించడానికి ప్రోత్సాహకారంగా మద్దతు ఇస్తున్నామని అన్నారు.. అశ్వరావుపేట మండలం మోదుల గూడెం గ్రామంలో గృహ అవసరాల కొరకు విద్యుత్తు లైను పొడిగించుటకు రూ.3,26,295 నిధులు మంజూరు అయినవి పనులు జరుగుతున్నవన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములలో 100% సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించుట కొరకు ఇందిరా గిరిజన సౌర వికాసం స్కీం ప్రవేశపెట్టడం జరిగినదని దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో (2,10,000) గిరిజన రైతులకు, 06 లక్షల ఎకరాలకు రూ 12,600 కోట్లతో, బోరు, సోలార్ మోటారు (సోలార్ ప్యానల్స్) తో సహా 100% సబ్సిడీతో జిల్లా అధికారులను నియోజక వర్గ స్థాయి అధికారులను, ఐటిడిఏ, మండల స్థాయి అధికారులను నియమించడం జరుగుతున్నదని, ఒక్కొక్క యూనిట్కు గరిష్టంగా రూ.6.00 లక్షలు ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాగముగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2921 రైతులు 8046 ఎకరాలు, 2026-27 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2027-28 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2028-29 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాలు, 2029-30 సంవత్సరానికి 14856 రైతులు, 46988 ఎకరాల వారిగా కేటాయించిన యూనిట్లకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిజనుల కొరకు మొత్తం (5024) ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అశ్వరావుపేట నియోజకవర్గంలో కొండ రెడ్లకు 274 ఇండ్లు, ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులకు 1000 ఇండ్లు, భద్రాచలం నియోజకవర్గం లో1000, పినపాక నియోజకవర్గం లో 1000, ఇల్లందు నియోజకవర్గంలో 1000, వైరా నియోజకవర్గంలో 750 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కొండ రెడ్డి గ్రామాలలో సంబంధిత పంచాయతీ సెక్రటరీల ద్వారా సర్వే చేయడం జరిగిందని మరియు ట్రైబల్ హౌసింగ్ మానిటరింగ్ యూనిట్ను ఐటిడిఏ భద్రాచలం కార్యాలయంలో నెలకొల్పడం జరిగిందని, దీని ద్వారా పనుల నాణ్యత మరియు పురోగతిని పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం పనులు కూడా చాలా వరకు పూర్తయ్యాయని కొన్ని గ్రామాలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. 2023-24 సంవత్సరానికి గాను ఏఏపిసి పథకం కింద (218) ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కొరకు రూ.495.70 లక్షలతో పనులు చేపట్టి ప్రారంభించడం జరిగిందని 218 పనులు పూర్తి చేయడమైనదని అన్నారు. అదనపు వైద్య, ఆరోగ్య శాఖ భద్రాచలం ద్వారా 30 మండలాలలో 30 పీహెచ్సీలు, 392 ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు 193, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 8 సిహెచ్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏహెచ్ఎస్ ప్రాంతీయ ఆసుపత్రులు, ఒకటి జిజిఎస్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, ప్రభుత్వ వైద్యశాలల ద్వారా ఆరోగ్య సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా తల్లి ఆరోగ్యం, పోషక ఆహార కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల నమోదు, 19820 సాధారణ ప్రసవాలు నిర్వహించడం జరిగిందని, తెలంగాణ డయాగ్నస్టిక్ టీ హబ్ ద్వారా భద్రాచలం పరిధిలో 2,32,978 మందికి రక్త సేకరణ చేసి 57 రకాల ఉచిత రక్త పరీక్ష సేవలను నిర్వహించడం జరిగిందని అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 2144 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందించడంతో పూర్తిగా వ్యాధి నుండి కోలుకున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన రాష్ట్రంలో రెండో స్థానం సాధించిందని అన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 51 మందికి వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించడం జరిగిందని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రజలు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించుటకు 10 బైక్ అంబులెన్స్ ద్విచక్ర అత్యవసర వాహనాలను సమకూర్చడం జరిగిందని, ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఏడు మండలాలకు 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 108 వాహనాలు సమకూర్చడం జరిగింది. సత్యనారాయణపురం, ఉలవనూరు, పెనుగడప, జానంపేట, సింగరేణి, వినాయకపురం పిహెచ్సి లకు 108 అత్యవసర వాహనాల సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 - ద్వారా రైతు భరోసా స్కీం ద్వారా అనగా యాసంగి 2024-25 మాసానికి ఎకరానికి రూ 6,000 చొప్పున (65390) లబ్ధిదారులకు రూ 127 కోట్లు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం కోసం తగు చర్య తీసుకోవడం జరిగినదని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం రూల్ (16) కింద బోర్ వెల్ వేసుకొని డబ్బు ఇప్పటి వరకు (11631) గిరిజనులకు పర్మిషన్ ఐ టి డి ఏ ద్వారా ఇవ్వడం జరిగిందని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం సెక్షన్ 3 (2) క్రింద విద్యుత్ లైన్లు వేసుకోనుటకు ఇప్పటివరకు (47) గిరిజనులకు పర్మిషన్ ఐటీడీఏ ద్వారా ఇవ్వడం జరిగిందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ప్రకారం పోడు పట్టా కొరకు (1100) పెండింగ్లో ఉన్న క్లైములు అటవీ శాఖకు ధ్రువీకరణ కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. భద్రాచలంలో బ్యూటీషియన్ కోర్సులో 87 మంది బూర్గంపాడు లో ,అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకి ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని, నాక్ ద్వారా మిషన్ కోర్సు నందు 37 మందికి ఆర్ సి టి ద్వారా క్యూట్ ప్రోడక్ట్ మేకింగ్ లో 20 మందికి, అకౌంటింగ్లో 27 మందికి, డైరీ ఫార్మింగ్ లో 23 మందికి, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లో 16 మందికి, సెల్ఫోన్ రిపేర్ సర్వీస్ లో 8 మంది యువతకి వైటిసి శిక్షణ కేంద్రం భద్రాచలం నందు ఆర్సిటీ ఖమ్మం ద్వారా ఉమెన్ టైలరింగ్ లో 33 మంది మరియు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం వారిచే హనీ బీ కీపింగ్ 21 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, భద్రాచలం యువత శిక్షణ కేంద్రంలో మూడు జాబ్ మేళాలు నిర్వహించి 34 మంది యువతకు హైదరాబాద్ ప్రైవేట్ కంపెనీలలో రూ 10వేలు నుండి రూ 15వేల వేతనంతో నేరుగా ఉపాధి కల్పించడం జరిగిందన్నారు.ఐటిడిఏ గ్రాంట్ ద్వారా ఐఐటి, ఐఐఐటి నలుగురు విద్యార్థులకు రూ 2,18,000 ల విలువ గల నాలుగు లాప్టాప్ లు , నీట్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు రూ 2 లక్షలు, సెంట్రల్ యూనివర్సిటీలలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సు, పిజి కోర్స్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు రూ 1లక్ష, ఐదు సంవత్సరాల లా కోర్స్ చదువుతున్న విద్యార్థికి రూ 30,వేలు , ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి రూ 30 వేలు, మెడిసిన్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులకు రూ 3,50,000 లు, యూరప్ మరియు సౌత్ ఆఫ్రికా దేశాలలో అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొందుటకు గాను ప్రయాణ ఖర్చులకు మోడం వంశీకు రూ 1లక్ష , ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మణుగూరులో చదువుతున్న 60 గిరిజన బాలుర విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయుటకు గాను రూ 2లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.-గిరిజన మ్యూజియం:-2010 సంవత్సరంలో కోయ, నాయక్ పోడ్, లంబాడా, కొండ రెడ్డిలకు చెందిన గిరిజన సంస్కృతిని ప్రదర్శించడానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణమునందు గిరిజన మ్యూజియం స్థాపించబడిందని, గిరిజన మ్యూజియమును మరింత బలోపేతం చేయడానికి, ముఖ్యంగా విద్యార్థుల సందర్శకుల నుండి పెరుగుతున్న ఆదరణ, సందర్శనల నిమిత్తం ప్రసిద్ధ శ్రీ సీతారామ స్వామి వారి ఆలయానికి సమీపంలో ఉండడం వల్ల అధిక సంఖ్యలో సందర్శనకు అవకాశం ఉన్నందున వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినదని, గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలను సందర్శకులను కూడా ఆకర్షించే విధముగా మ్యూజియం అభివృద్ధి చేయడం జరిగిం ద ని, రూ 50.00 లక్షల ఖర్చు చేయడం జరిగినదని, ప్రస్తుతం ప్రతిరోజు 900 నుండి 1000 లోపు సందర్శకులు సందర్శిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ ఓ భాస్కరన్, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్ ,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏవో సున్నం రాంబాబు, డిటి ఎల్ టి ఆర్ మనిధర్, ఏ సి ఎం ఓ రమేష్, ఏటిడిఓ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.